# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 25, మే 2023 | 16 పేజీలు


## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి




జూన్ 2 నుంచి 22 వరకు దశాబ్ది ఉత్సవాలు

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

2లో...

2 లో..



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై..

# దృష్టి



విద్యార్థులకు ఉచితంగా నోట్, వర్క్‌బుక్స్

బ్రేక్‌ఫాస్ట్‌గా రాగిజావ

9వ తరగతిలో ఆంగ్ల మాధ్యమం

2023-24 విద్యా సంవత్సరం నుండి ప్రారంభం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. 2022-23 విద్యా సంవత్సరంలో పలు కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి




2 లో..

మే 23 నాటికి రైతుల నుండి 38.5లక్షల లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం

గతం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశాం

రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చర్యలు

రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, ప్రభాతవార్త : రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి మంత్రి గంగుల కమలాకర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సీఎంఆర్ రైస్ అంశంపై జిల్లా కలెక్టర్‌లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫఊాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశానుసారం యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభించడం జరిగిందని, ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను
# తనిఖీ చేసిన డిఐజి రమేష్‌నాయుడు



2 లో..

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం రాజన్న సిరిసిల్ల జోన్ డిఐజి కె.రమేష్‌నాయుడు తనిఖీ చేశారు. ట్రాఫిక్ ఎసిపి విజయ్‌కుమార్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. తర్వాత పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఐజితో పాటుగా పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ తనిఖీ సందర్భంగా రికార్డులను పరిశీలించారు.

## రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో టిఆర్ఎస్‌ను ఓడించే సత్తా బిజెపికే ఉంది



- అన్ని నియోజకవర్గాలలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం
- బిజెపి గెలుపును బలంగా కోరుకుంటున్న ప్రజలు
- నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి

9లో...

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్‌లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికి క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరం యాసంగిలో 4.5 లక్షల రైతుల నుండి 22 లక్షల 50 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుండి 36లలక్షల 50వేల మెట్రిల్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోవద్దనే ఉద్దేశ్యంతో సీఎం కేసిఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థల సమస్య ఉందని, దీని వల్ల లారీల మూమెంట్, మిల్లుల వద్ద ధాన్యం దొగుబడి ఆలస్యం అవుతుందని, దీనిని నివారించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోడౌన్‌లో భద్రపరచాలని, జిల్లాలో గోడౌన్‌లను గుర్తించాలని మంత్రి ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్ లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హామాలీలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని, రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్ మాట్లాడుతూ .. జిల్లాలో మే 23 వరకు 2 లక్షల 837 మెట్రిక్ టన్నుల ధాన్యం రూ.413.73 కోట్ల విలువ గల ధాన్యం 318665 మంది రైతుల నుండి కొనుగోలు చేశామని,



ఇప్పటివరకు 119.64 కోట్ల రూపాయలు 10735 మంది రైతులకు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా అలాట్ చేసిన రైస్ మిల్లులు తప్పనిసరిగా ధాన్యం దిగుమతి చేసుకునేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని, రైస్ మిల్లుల వద్ద స్థల సమస్య ఉంటే ప్రత్యామ్నాయ స్థలాల ఎంపిక చేపడుతామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైద్రాబాద్ నుండి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ చైర్‌పర్సన్ సర్దార్ రవీందర్‌సింగ్, కమిషనర్ అనిల్‌కుమార్, జిల్లా నుండి శిక్షణ జాయింట్ కలెక్టర్ నవీన్ నికోలస్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్, డీఆర్‌డీవో శ్రీలత, జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు నరసింగారావు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధ్యక్షులు పెద్ది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా సమీకృత సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,ఎస్పీ భాస్కర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఉదయం 8 గంటల వరకు కార్యాలయాలలో పతాకావిష్కరణ ముగించుకొని రావాలని అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీలలో సర్పంచులు,మున్సిపాలిటీలో చైర్మన్లు పతాకావిష్కరణ చేయాలని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రగతి నివేదికను సందేశం రూపంలో తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారని,అందుకు సంబంధించిన అంశాలు డ్రాఫ్ట రూపంలో ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.అలాగే దీనిలో మార్పులు చేర్పులు కూడా జరగవచ్చని అధికారులు జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు.రైతుబంధుకు సంబంధించి క్లస్టర్‌లో అధికారులు రైతులను భాగస్వాములను చేయాలని,ఇందుకోసం ఎన్ని పాంప్లెట్లు,ఫ్లెక్సీలు పెద్దవి,చిన్నవి ఎన్ని అవసరం అక్కడి అధికారులు రైతు సంఘాల కమిటీ సభ్యులు కో ఆర్డినేట్ చేసుకోవాలని ఆదేశించారు.ముందుగా ఉన్న 71 రైతు వేదికలను వాటి ప్రాంగణాలను శుభ్రంగా చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.మైక్ సిస్టం,సీటింగ్ అరెంట్ మెంట్స్ అలాగే సామూహిక భోజనాలు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.అధికారులందరూ సమన్వయంతో భాగస్వాములై విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు.అధికారులు తమశాఖ ద్వారా చేయవలసిన కార్యక్రమాలను తప్పకుండా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2వ తేది నుండి 22 వరకు...** జూన్ 2వ తేది ప్రారంభోత్సవం,3న తెలంగాణ రైతు దినోత్సవం,4న సురక్షా దినోత్సవం,5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం,6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం,7న సాగునీటి దినోత్సవం,8న ఊరూరా చెరువుల పండుగ,9న తెలంగాణ సంక్షేమ సంబరాలు,10న తెలంగాణ సుపరిపాలన దినోత్సవం,11న తెలంగాణ సాహిత్య దినోత్సవం,12న తెలంగాణ రన్,13న తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం,14న తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం,15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం,16న తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం,17న తెలంగాణ గిరిజనోత్సవం,18న తెలంగాణ మంచి నీళ్లపండుగ,19న తెలంగాణ హరితోత్సవం,20 తెలంగాణ విద్యాధినోత్సవం,21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం,22న అమరుల సంస్మరణ. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,ఎస్పీ భాస్కర్,ఆర్డీవోలు వినోద్‌కుమార్, మాధవి, జిల్లా అధికారులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి

(మొదటి పేజీ తరువాయి..)

చదవడం, రాయడంలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేసింది. రెండు జతల యూనిఫామ్‌ను పంపిణీ చేసింది. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి స్నాక్స్ అందజేసింది. మన ఊరు – మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి మొదటి విడతలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించింది. పాఠశాలలను అభివృద్ధి పరిచే దిశగా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో 2023–24 విద్యా సంవత్సరంలో కూడా మరికొన్ని పథకాలు ప్రవేశపెట్టి పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం ఫలితంగా పలు పాఠశాలలను మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వ పాఠశాలల పట్ల ఒక వైపు విద్యార్థులకు మరో వైపు తల్లిదండ్రులు నమ్మకం కోల్పోతున్నారు. దీంతో వచ్చే విద్యా సంవత్సరంలో మరెన్నో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుంది. ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ విద్యా స ంవత్సరం ప్రారంభం కాగానే జూన్‌లో పంపిణీ చేయనున్నారు. జూన్ 1 నుండి 9 వరకు బడిబాట నిర్వహించనున్న నేపథ్యంలో బడిబాటలోనే నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. గతంలో నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ విద్యార్థులే స్వంతంగా కొనుగోలు చేసుకునే వారు. దీంతో పేద విద్యార్థులకు భారమైంది. నోట్‌బుక్స్ ధరలు పెరగడంతో పేద విద్యార్థులు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి. పేద విద్యార్థుల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు వర్క్‌బుక్స్, 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు నోట్‌బుక్స్ ఉచితంగా అందజేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు పాఠ్యపుస్తకాలను ముద్రించి సిద్దంగా ఉంచారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో పాఠ్య పుస్తకాలు అందజేయనున్నారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేస్తారు. అంతే కాకుండా వచ్చే విద్యా సంవత్సరంలో సర్కారు బడుల్లో విద్యార్థులకు పోషకాహారాన్ని అందించేందుకు గాను రాగి జావను బ్రేక్‌ఫాస్ట్‌గా ఇవ్వనున్నారు. సంవత్సరంలో 110 రోజులు రాగిజావను అందిస్తారు. అంటే వారంలో మూడు రోజుల పాటు ఈ జావను ప ంపిణీ చేయనున్నారు. ఇందులో పీఎం పోషణ అభియాన్ ప్రాజెక్టు ఆమోదిత మండలి(పిఎబి) ఆమోదం కూడా తెలిపింది. కేంద్ర విద్యాశాఖ ఈ నెల 19న పిఎబి మినిట్స్ కూడా విడుదల చేసింది. నిధులు కేటాయించింది. ఇందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాను వెచ్చించనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు జరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయడంతో పథకం సమర్థవంతంగా కొనసాగుతుంది. అంతే కాకుండా పీఎంశ్రీ కింద జిల్లాలో 22 పాఠశాలలను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే.ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు, బలోపేతానికి ప్రభుత్వం ప్రతి ఏటా నూతన పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాయనడంలో అతిశయోక్తి లేదు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను
# తనిఖీ చేసిన డిఐజి రమేష్‌నాయుడు



మొదటి పేజి తురువాయి..

ట్రాఫికన నియంత్రణ, క్రమబద్ధీకరణ కోసం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ.. పోలీసులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించాలన్నారు. ఎక్కువగా ప్రజలకు కనిపించే విధంగా ఉండే ట్రాఫిక్ పోలీసులను 99% ప్రజలు గమనిస్తుంటారని, విధుల్లో క్రమశిక్షనతో మెదులుతూ చురుకుగా ఉండాలని చెప్పారు. శాస్త్రీయ బద్ధమైన రీతిలో విధులను నిర్వహించేందుకు ట్రాఫిక్ పోలీసులు వివిధ రకాల శిక్షణలు పొందేందుకు ఆసక్తి చూపాలని తెలిపారు. శిక్షణల ద్వారా వృతి నైపుణ్యం మరింత మెరగువుంతని సూచించారు. కరీంనగర్‌లో ట్రాఫిక్ సిగ్నల్ వినియోగంలోకి రావడం ద్వారా 50% శారీరక శ్రమ తగ్గుతుందని చెప్పారు. వాహనదారుల్లో సత్ర్పవర్తన తీసుకువచ్చేచందుకు స్పెషల్ డ్రైవ్‌లను కొనసాగించాలని తెలిపారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైనట్లయితే సంబంధిత శాఖలకు చెందిన అధికారుల సహకారం తీసుకోవాలని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ట్రాఫిక్ పోలీసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు, ఏసీపీ విజయ్‌కుమార్, ఇన్స్పెక్టర్లు తిరుమల్, నాగార్జున రావు, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతిని చాటేలా ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణ

### - జూన్ 2 నుంచి 22 వరకు దశాబ్ది ఉత్సవాలు
### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రగతిని నలువైపులా చాటే విధంగా ఘనంగా దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.ంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం రాష్ట్ర అవరణ దశాబ్ది వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్య నారాయణ సంబంధిత అధికారులతో సమీకృత కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో రివ్యూ నిర్వహించారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పది సంవత్సరంలో అడుగు పెడుతున్న నేపథ్యంలో జూన్ 2 నుంచి జూన్ 22 వరకు 21 రోజుల పాటు ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, నిర్దేశించిన షెడ్యూల్ మేరకు జిల్లాలో దశాబ్ది వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 2, 2023 రాష్ట్ర అవతరణ దినోత్సవంతో ప్రారంభమయ్యే వేడుకలు జూన్ 22, 2023 అమరవీరుల సంస్మరణ కార్యక్రమంతో ముగుస్తాయని కలెక్టర్ తెలిపారు. జూన్ 3న జిల్లాలోని 54రైతు వేదికల కేంద్రంగా ఘనంగా రైతు దినోత్సవం నిర్వహించాలని, రైతు బంధు, రైతు బీమా, 24గంటల ఉచిత విద్యుత్, ఇతర రైతు సంక్షేమ పథకాల కారణంగా ప్రతి రైతుకు జరిగిన లబ్ధి వివరించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర దశాబ్ది వేడుకలలో ప్రజాప్రతినిధులను ప్రతి అంశంలో భాగస్వామ్యం చేయాలని, ప్రజాప్రతినిధులు సంపూర్ణ సహకారం తీసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులు, తదితరులున్నారు.

# మెడికల్ హబ్‌గా జగిత్యాల



### తెలంగాణ కాలేజికి 42 అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియామకం
### సిఎం కెసిఆర్ వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి
### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి ఒక్కరికి కార్పోరేట్ స్థాయిలో ఉచితంగా వైద్యం అందజేయాలని ఆలోచనలో ఉన్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల మెడికల్ కాలేజికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 33 విభాగాల్లో 42 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే సంజయ్ బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి కెసిఆర్,వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 21,800 ఉద్యోగాలు వైద్యశాఖలో నూతనంగా నియామకం చేయడం జరిగిందన్నారు.గతంలో పాత బస్టాండ్ 100 పడకల ఆసుపత్రి ఉండగా నేడు కొత్తబస్టాండ్‌లో 230 పడకలతో జనరల్ ఆసుపత్రి (మాతాశిశు) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మంత్రి హరీష్‌రావు కృషితో 14 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుద్వారా 50 పడకలు ఆసుపత్రి అందుబాటులోకి వస్తుంది.100 నుండి అదనంగా 300 పడకలకి జనరల్ ఆసుపత్రి పెరిగిందన్నారు.వైద్య ఆరోగ్య శాఖ 42 మంది కొత్త వైద్యులను కేటాయించడం జరిగిందని అన్నారు.పాతాలజిస్ట్,మైక్రో బయలజీస్ట్,బయో కెమిస్ట్,ఎక్స్రై ఇస్ట్, కార్డియోలజిస్ట్, న్యూరో, నెఫ్రాలజీస్ట్, ఇండోక్రెనాలజిస్ట్, గ్యాస్ట్రో, న్యూరో సర్జన్, జనరల్ మెడిసిన్,పిల్లల వైద్యులు, సర్జన్, ఆర్తో ఇఎన్టీ, గైనిక్, అనస్టీషియా, వైద్యులు, ఇలా అనేక మంది వైద్యులు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్లు మహిపాల్‌రెడ్డి, సందీప్‌రావు, సీనియర్ నాయకులు బాలే శంకర్, కౌన్సిలర్ వొద్ది శ్రీలత రామ్మోహన్‌రావు, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కి వాల్మీకి బోయ కులస్థుల వినతిపత్రం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

పెద్దపల్లి నియోజకరవ్గ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో దాసరి మనోహర్‌రెడ్డికి ఎలిగేడు మండలం వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు భూకాల సారయ్య,కమిటీ ఆధ్వర్యంలో మచ్చ సహకార సంఘంలో నూతన సభ్యత్వాలు ఇప్పియ్యాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఫిషరీస్ జిల్లా అధికారి భాస్కర్ కి, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ కి నివేదికలు పంపించారు. తదనంతరం వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు గుడుగుల మహేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులవృత్తి లేని కులం ఉంది అంటే అది వాల్మీకి బోయ కులం మా కులస్థుల కులవృత్తి వేట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించారు. గతంలో వన్యప్రాణాలు పక్షులు చేపలు వేటాడి నివసించే వారిమీ కులవృత్తి నిషేధించడం వలన ఆర్థికంగా



చాలా నష్టపోయి దుర్భరమైన జీవితం కొనసాగుతుంది. ఆర్థికంగా విద్యపరంగా ఉద్యోగ పరంగా చాలా వెనుక పాటు పడ్డాం రాజకీయంగా రాష్ట్రంలో చట్టసభల్లో ఒక ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లేకపోవడం వలన దర్భరమైన జీవితాన్ని గడుపుతున్నాం. రామాయణం రాసి రాముని యొక్క ఆవశ్యకతను ప్రపంచ మానవులకు తెలియచెప్పినటువంటి ఆదికవి వాల్మీకి మహర్షి వంశానికి చెందిన మాకు ఈ సమాజంలో సమతుల్య స్థానం లభించకపోవడం బాధాకరం ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని మా వాల్మీకి బోయ కులస్థులకు వాల్మీకి బంధు కింద పదిలక్షల రూపాయలు పథకాన్ని ప్రవేశపెట్టాలని అలాగే ఒక్కొక్క నిరుపేద కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రతి జిల్లా హెడ్ కోటర్స్‌లో మా పేద విద్యార్థులు చదువుకోడానికి జిల్లాకు హాస్టల్లో మంజూరు చేయాలని కోరుతున్నాం. ఇట్టి కార్యక్రమంలో బలంతులు ఎల్లప్ప ముంజం మల్లయ్య, ముతికిల మల్లేశం దగ్గులో సతీష్,కుడుదుల నరేష్, సప్పుల సురేష్,భూకల శ్రీకాంత్,బలంతుల కొండయ్య, కింగర్ల శంకర్,గుజ్జుల నంబయా,మీనుగు లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్పు ఆటలను,పోటీలను పరిశీలించిన అదనపు కలెక్టర్ మకరంద్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లాలో సిఎం కప్-2023 జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న స్థానిక వివేకానంద స్టేడియంను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ సందర్శించారు.ఆ సమయంలో నిర్వహిస్తున్న కోరుట్ల, సారంగాపూర్, మండలాల నుండి పురుషుల వాలీబాల్, కొడిమ్యాల, కోరుట్ల నుండి పోటీలలో పాల్గొన్న క్రీడా కారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాపోటీల నిర్వహణ,క్రీడాకారులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలపై జిల్లా యువజన,క్రీడా శాఖ అధికారి బోనగిరి నరేష్,అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎపిడి నరేష్,జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయిబాబా, మెప్మా, ఎవో శ్రీనివాస్‌గౌడ్, గొల్లపల్లి ఎంపిడివో, పిఈటిలు పాల్గొన్నారు.



# బాస్కెట్ బాల్ జట్లకు కిట్స్ పంపిణీ

*జగిత్యాల,ప్రభాతవార్త :*



25వ తేది నుండి సూర్యపేటలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జగిత్యాల జిల్లా బాస్కెట్‌బాల్ జట్టులకు డా.వేణు గోపాల్‌రెడ్డి క్రీడాకారులకు కిట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వ ప్రసాద్, కృష్ణప్రసాద్, అజయ్‌బాబు, వేణు, అనిల్, సామంత్, శ్రీరామ్, హరీష్, దర్శికలు పాల్గొన్నారు. వీరిని నిరంజన్,రవి కుమార్ అభినందించారు.

# సీతారామచంద్ర లక్ష్మణ హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

*జగిత్యాల,ప్రభాతవార్త :*



అంతర్గాం వడ్డెర కాలనీ సీతారామచంద్ర లక్ష్మణ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అర్చకులు జీవన్‌రెడ్డి పేరిట అర్చన చేశారు.శాలువాతో సన్మానం చేశారు.తీర్థ ప్రసాదాలు అందజేని, ఆశీర్వచనాలు అందజేశారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు,వెంకట్‌రెడ్డి,బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## రేకొండ గ్రామంలో కొనసాగబోతున్న పార్టీల వలసల పర్వం

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో పలు పార్టీలకు చెందిన కొంత మంది నాయకులు, యువ కిషోరాలు ఎన్నో రోజుల నుండి పార్టీలో ఉంటూ వస్తున్న వారికి ఆయా పార్టీలో సముచిత స్థానంతో బాటు మద్దతు బలం లోపించటం వలన పార్టీని వీడబోతున్నట్లు స్పష్టంగా చెబుతున్నారు. పార్టీలో ఎంతో కాలం నుండి ఉన్నప్పటికి, పార్టీ కోసం ఎంతో శ్రమిస్తున్నప్పటికి కొంత మందికి మాత్రమే అందలం, గౌరవం దక్కుతుందని అంటున్నారు. రేకొండ గ్రామ ప్రస్తుత ఉపసర్పంచ్ కూడా మరో వారం రోజుల్లో ఓ జాతీయ పార్టీలో చేరి కండువా కప్పుకోబోతున్నట్లు గుస గుసలు వినవస్తున్నాయి. ఇక ఇదే గ్రామానికి చెందిన మరో పార్టీకి చెందిన యువనాయకుడు కూడా ఇప్పుడు ఉన్న పార్టీని వీడి మరో పార్టీలోకి చేరటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. వీరితో బాటు మరో కొంత మంది కూడా అసమ్మతి బాటలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇలా గ్రామాల్లో మొదటి నుండి ఒకే పార్టీలో ఉంటూ, పార్టీ ఉన్నతికి కృషి చేస్తున్న వారిని నిర్లక్ష్యంగా, చులకనగా చూడటం వలనే చేరికల పరంపర కొనసాగుతున్నట్లు పొలిటికల్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన రూరల్ ఎస్సై సుధాకర్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండల ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన సుధాకర్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఇండ్ల స్థలాలు లేని ప్రతి మనిషికి 125గజాలు ఇవ్వాలి

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని పూలే అంబేద్కర్‌నగరంలో గత 45రోజులుగా సీపీఎం పార్టీ చేస్తున్న ఇండ్ల పోరాటానికి సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఇండ్ల పోరాటానికి మద్దతుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం పార్టీ 45రోజులుగా చేస్తున్న ఇళ్లపోరాటానికి సీపీఐ మద్దతు ఇస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన58వ జీవో ప్రకారం ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రతి మనిషికి ఇల్లు లేని వారికి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. అధికారం దాహంతో భయపెట్టాలని చూస్తున్న నిరుపేదలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, ఇళ్ల స్థలాలు వచ్చే దాకా పోరాటం ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెన్నెమ్ సురేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివనాథ్, సీపీఎం జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్, పోరాట కమిటీ సభ్యులు రజియా సుల్తానా, చిలుక ఉమా, మొబీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు,జనుము విత్తనాల అమ్మకాల ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ అవరణలో సబ్సిడి జీలుగు,జనుము విత్తనాల అమ్మకాన్ని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సబ్సిడి విత్తనాలను రైతులు సద్వియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,మండల వ్యవసాయ అధికారి నాగమణి,బిఆర్‌ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,అన్నం అనీల్,పీఏసీఎస్ చైర్మెన్ ఎలిశెట్టి భూమరెడ్డి,కౌన్సిలర్ ప్రభాకర్,ఎఈఓ నరేష్,సంధ్య,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న ఐజేయూ జర్నలిస్టుల మహాసభ...

వేములవాడ, ప్రభాతవార్త :

ఈ నెల 26వ తేదీన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఐజేయూ) రాజన్న సిరిసిల్ల జిల్లాశాఖ రెండవ మహాసభను వేములవాడలో నిర్వహించనున్నట్లు వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు పుట్టపాక లక్ష్మణ్, నూగూరి మహేష్‌లు తెలిపారు. స్థానిక భీమేశ్వర గార్డెన్స్‌లో 26వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ఈ మహాసభ ఉంటుందన్నారు. ఈ సమయంలో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభకు టీయూడబ్ల్యు జే రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులు హాజరు కావాలని కోరారు.

## రాజన్న హుండీ ఆదాయం 85 లక్షల 80 వేలు...

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా 85 లక్షల 80 వేలు ఆదాయంగా సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత 15 రోజులుగా స్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌లో నిర్వహించారు. ఈ లెక్కింపులో 85 లక్షల 80 వేలు 671 రూపాయల నగదు, బంగారం 72 గ్రాముల 400 మిల్లీ గ్రాములు, వెండి 4 కిలోల 200 గ్రాములు ఆదాయంగా సమకూరినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ అధికారులతో పాటు శ్రీరాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మాల యువజన సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త



డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ మాల యువజన సంఘ 2023-24సంవత్సర నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకటి, శోభన్‌బాబు, దామకొండయ్య, సామల్ల సురేష్, కండ్లె అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కంబ ఆనంద్, ఉపాధ్యక్షునిగా మ్యాకల మహేష్, ప్రధాన కార్యదర్శిగా పొట్ట సురేందర్, సహాయ కార్యదర్శిగా పసుల విక్రమ్‌కుమార్, కోశాధికారిగా దామ రాజేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ట.....

తిమ్మాపూర్ ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ గ్రామంలో గల శ్రీలక్ష్మీ నరసింహ స్వామీ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది.వేడుకల్లో బాగంగా ప్రతిరోజు నిత్య హవన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఉత్సవ నిర్వహన అర్చకులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం ధ్వజస్తంభం,విగ్రహ ప్రతిష్టాపనతో పాటు కుంభప్రోక్షణ నిర్వ హించారు.తదనంతరం స్వామీవారి శాంతి కల్యాణం జరిపించారు.ఉదయం జరిగిన పూజల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.ఆలయ కమిటీ చైర్మన్ దన్నమనేని శ్రీనివాసరావు,సర్పంచ్ దన్నమనేని శోభ నర్సింగరావు మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం కలిగిన నరసింహ స్వామి ఆలయాన్ని ప్రభుత్వం ,దాతల సహకారంతో పునర్నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు.హైదరాబాద్‌కు చెందిన కన్నబాబు,నవీన్ ఆలయానికి విగ్రహాలను అందజేసినట్లు తెలిపారు.దాతలు ఎవరైనా ఉంటే ఆలయ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు దన్నమనేని బెజ్జంకి సొసైటీ చైర్మన్ తన్నీరు శరత్‌రావు సురేందర్‌రావు,తుమ్మనపల్లి శ్రీనివాసరావు,దన్నమనేని నర్సింగరావు,బీఆర్ఎస్ మండల అద్యక్షుడు రావుల రమేష్ స్వామీని దర్శించుకొని పూజలు చేశారు.కార్యమ్రంలో ఈఓ ఉడుతల వెంకన్న యంపీటీసీ కవ్వంపల్లి పద్మ,ఆలయ కమీటీ సభ్యులు దుర్గం శ్రీనివాస్,పారిపల్లి రాజిరెడ్డి ,మమత మహిళలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## బీడీ కార్మికుల జీవనభృతిపై ఆన్‌లైన్‌ను తెరుపించాలి

కోరుట్ల, ప్రభాతవార్త




ప్రావిడెంట్ ఫండ్ కలిగిన బీడీ కార్మికులకు జీవనభృతి 2016వెంటనే అందించాలని ఏఐటీయూసీ అనుబంధ బీడీ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు అన్నారు. పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులకు పెన్షన్‌లు ఇవ్వాలని కోరుతూ కథలాపూర్ మండలంలోని వివిధ కంపెనీలకు చెందిన బీడీ కార్మికులతో భారీ ర్యాలీతో తహశీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని, తహశీల్ధార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సభలో సీయం కేసీఆర్ 2014జూన్ 2న ఉన్న కటాప్ డేటాను ఎత్తివేసి పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులకు పెన్షన్‌లు ఇస్తామని హామి ఇచ్చారని, ఏడేళ్లు గడుస్తున్నా ఇంకా పెన్షన్‌లు అందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో దేశాయి, చార్‌బాయి, శివాజీ బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## పునర్వియోగ వస్తువుల సేకరణకు స్వీకారం చుట్టాలి

కోరుట్ల, ప్రభాతవార్త




స్వచ్ఛ భారత్ ఉద్యమంలో భాగంగా పునర్వియోగ వస్తువుల సేకరణకు స్వీకారం చుట్టామని, మేరీ లైఫ్ -మేరా స్వచ్ షహార్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసైకిల్ ప్రక్రియకున పనికొచ్చే వస్తువులు పాత పేపర్, పుస్తకాలు, నోట్‌బుక్స్, పాత ప్లాస్టిక్ వస్తువులు, పెట్ బాటిల్స్, పాత బట్టలు, పాత చెప్పులు, షూస్ వస్తువులను మున్సిపల్ ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌లో జమచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్,ఎన్విరానెమ్ంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా ఇంచార్జీ టీఎంసీ సంధ్య, సీఓ శివకుమార్, ఆర్‌పీలు, మహిళా సంఘ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




## పలు దుకాణాల్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పలు కిరాణ దుకాణాలు, టిఫిన్ సెంటర్‌లలో మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణదారులు వాడుతున్న ప్లాస్టిక్ కవరు స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. ప్లాస్టిక్ వాడడంలో ఎన్నో అనర్థాలున్నాయని, ప్రతి ఒక్కరు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మునగాల, మే 24 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక స్వంత రాష్ట్రంలో నిత్య కళ్యాణం పచ్చని తోరణాలతో తెలంగాణ ప్రాంతమంతా విరాజిల్లుతుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి, అభయాంజనేయస్వామి, కనకదుర్గ మాతల దేవాలయంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఆయన కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. గ్రామ దేవతలు గ్రామ సంరక్షకులు అన్నారు. ఊరి భౌగోళిక పరిమాణం , ఊరి నిర్మాణంపై ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని తెలిపారు. అందులో భాగంగానే ఆడపడుచులను సైతం పిలుస్తారని, ఊరిలోని వారంతా ఐకమత్యంగా ఉండాలని, ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనుక ఉన్న ప్రధాన ఆంతర్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్ధశ వచ్చిందన్నారు. సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం టిఆర్ఎస్ సరా ౘరు కృషి చేస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, మాజీ జడ్పీటీసి కోల ఉపేందర్, వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రమా శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త


## మే 27న కేశోరాం సిమెంట్ కార్మికులకు లీగల్ లిటరసీ క్యాంప్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మే 27న రలీగల్ లిటరసీ కార్యాప్‌ను కేశోరాం సిమెంట్ కర్మాగారంలో ఉన్న కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ ఎం.అర్జున్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బసంతనగర్‌లోని కేశోరాం సిమెంట్ వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో ఈ నెల 27న సాయంత్రం 4గంటలకు లీగల్ లిటరసీ క్యాంప్‌ను ఏర్పాటు చేసామని, ఇందులో కేశోరాం సిమెర్‌లో ఉన్న కార్మికుల హక్కులు, వారి సమస్యలకు చట్ట ప్రకారంగా పరిష్కారం కోసం వారికి సలహాలు ఇవ్వడం జరుగు తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రేణుక ఎల్లమ్మ పట్నాలు,బోనాల జాతరకు హాజరైన కొప్పుల స్నేహలత

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు,బోనాల జాతరకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సతీమణి,ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల స్నేహలత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె అమ్మవారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజల అందరిపై ఉండాలని మొక్కుల చెల్లించారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు పోడేటి సతీష్‌గౌడ్,ఉపాధ్యాక్షులు గాజుల విజయ్‌గౌడ్,కోశాధికారి బొంగాని తిరుపతిగౌడ్,భారాస పార్టీ రాజారాంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేండ్ల కృష్ణ,నాయకులు సంగ రమేష్‌యాదవ్,నేరెళ్ల మల్లేష్‌గౌడ్,మండల శ్రీనివాస్, సంతోష్ యాదవ్,తోడేటి తిరుపతిగౌడ్,బొంగాని మల్లయ్య గౌడ్, బొంగాని రాజేశం,తిరుపతి,భూసారపు భీమయ్యగౌడ్,భూసారపు తిరుపతి, గౌడ సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు విస్తరణపై రైతులకు అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త :

పంట మార్పిడి విధానంతోనే రైతులకు లాభాలు వస్తాయని ఎంపిపి గంగం స్వరూప మహేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమశాఖ మరియు ప్రియునిక్ ప్రైవేట్ లిమిటెడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణపై రుద్రంగి రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ గంగం స్వరూప మహేష్, సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ పాల్గొని మాట్లాడుతూ ఒకేరకం పంటలు వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు కావలసిన సబ్సిడీ డ్రిప్పు సిస్టం మరియు మొక్కలతో పాటు ఆయిల్ ఫామ్ బంధు ద్వారా 4200ల రూపాయలు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. అలాగే ఆయిల్ ఫామ్ పంటను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ పంట వేయడంతో పాటు మొక్కల మధ్యలో అంతరపంట కూడా వేసుకోవచ్చని అన్నారు. రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీలను ఉపయోగించుకుంటూ ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కోరారు. అనంతరం రుద్రంగిలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న మంచే చిన్న భూమయ్య అనే రైతును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రియునిక్ ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా సూపర్‌వైజర్ రాంబాబు, రైతుబంధు కన్వీనర్ అల్లూరి రాజిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, వార్డు మెంబర్ చెప్యాల గణేష్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు తీవ్ర నష్టం

### ప్రజలను దగా చేయడంలో సిఎం కెసిఆర్‌ను మించిన వారు ప్రపంచంలో లేరు దళిత సమాజం ఏ విధంగా దగా చేయబడుతుందో బహిరంగ లేఖ విడుదల చేసిన ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన ఏఐసిసి కార్యదర్శి నదిం జావేద్‌కు కాంగ్రెస్ పార్టీ తరపున ఘన స్వాగతం పలికారు. పూల బోకెలు ఇచ్చి,శాలువాలు కప్పి స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సామా జికంగా, ఆర్థికంగా వెనకబడిన వారికి రాజ్యా ంగంలో అంబేద్కర్ విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించారు. జనాభా ప్రాతిపదికన నిధులు విడుదల చేసేలా నిబంధనలు పొందుపర్చారు. ఎస్సీ,ఎస్టీ జనాభా ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలని యుపిఏ చైర్‌పర్సన్‌కు ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ రూపొం దించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ డెవలప్మెంట్ ఫండ్‌గా పేరుమార్చి, నిధులు ఖర్చు చేయకుండ రాబోయే సంవత్స రంలో క్యారీ ఫార్వర్డ్‌ను ఆసరాగా చేసుకొని దళితులను దగా చేస్తున్నారన్నారు. కేటాయించిన నిధులు ఖర్చు చేయకుండా ఎస్సీ ఫండ్ 30000,ఎస్టీ ఫండ్ 20000 కోట్లు ఖర్చు చేయకుండా ఖజానాలో మూలుగు తున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక నిధులు ఖర్చు చేయలేదు.దళితులకు మూడు ఎకరాల భూమి పథకం కనుమరుగైందని అన్నారు.కళ్యాణ లక్ష్మి నిధులు కూడా ఎస్సీ నిధుల నుంచే ఇస్తున్నారని అన్నారు.ఇందిరమ్మ పాలనలో ఇళ్లులేని నిరుపేదలకు స్థలం సేకరించి,ఇళ్లు నిర్మించామని గుర్తు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో అర్హత ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం అమలు చేసినామని,రాష్ట్రం ఏర్పడిన తర్వాత హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ఎత్తేశారని అన్నారు.జూలైలో ఇళ్లు మంజూరు ప్రక్రియనే పూర్తి కాదు నిర్మాణాలు ఎలా పూర్తి చేస్తారు.నా మాటల్లో నిజాల్ని ఆలోచించండి.ఎన్నికల నాటికి పత్రాలు మంజూరు చేసి,సంబర పెట్టడానికే నని అన్నారు.ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ మీ చేతిలో లేనప్పుడు ఇస్తామని ఎందుకు చెప్పారని అన్నారు.మైనార్టీలకు నిధులు కేటాయించడం మీ చేతిలోనే ఉన్నది కాదా ఎందుకు కేటాయించడం లేదని నిలదీశారు.ప్రజలను మభ్య పెట్టడంలో కెసిఆర్‌ను మించిన వారు ప్రపంచంలో ఎవరూ లేరని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్ర మంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి కార్యదర్శి బండ శంకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య,కల్లెపల్లి దుర్గయ్య,పిసిసి ఎన్నారై స్టేట్ కన్వీనర్ చాంద్‌పాషా,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్ పట్టణ అధ్యక్షులు నేహాల్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధు,పుప్పల అశోక్,మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన లారీ

### గడ్డితో సహా లారీ దగ్ధం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేటలో లారీ అగ్ని ప్రమాదానికి గురైంది. మెట్‌పల్లి నుండి మల్లన్నపేటకి ఎండు గడ్డి లోడుతో వస్తున్న లారీకి ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి.గడ్డితో సహా లారీ దగ్ధమైంది.వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలార్పారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం ఒడ్డెర కాలనీ గ్రామంలో గుట్టపై శ్రీ సీతా రామచంద్రస్వామి,లక్ష్మణస్వామి,హనుమాన్ యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశంగౌడ్,సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి జితేంధర్‌రావు,గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## తలకిందులుగా బిజెపి జెండా

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో బుధవారం జరిగిన బిజెపి పార్టీ కార్యవర్గ సమావేశంలో పార్టీ ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన జెండాలు తలకిందులుగా ఏర్పాటు చేశారు. కార్యకర్తల హడావుడి వల్ల జెండా తలకిందులుగా కనబడటం ఆశ్చర్యపరిచింది. సభావేదిక వద్ద జెండా తలకిందులుగా కట్టిపెట్టడం ఎంతవరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గొల్లపల్లి మండల నాయకులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో మహిపాల్-సౌమ్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గొల్లపల్లి మండల నాయకులు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గొస్కుల జలేంధర్,చందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు,గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,సర్పంచ్ నగేష్,గొల్లపల్లి మండల యూత్ అధ్యక్షులు రవీంధర్, ధర్మపురి నియోజకవర్గ సీనియర్ యూత్ నాయకులు రామచంద్రరెడ్డి, గొల్లపల్లి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి చేయూత

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం నాగారాం గ్రామానికి చెందిన ఓ నిరుపేద యువతి వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సనపట్ల దినేష్‌లు రూ.8 వేలు సాయం అందించారు.మండలంలోని నాగారాం గ్రామానికి చెందిన పసుల లావణ్య వివాహం బుధవారం జరగగా లావణ్య తండ్రి గతంలో మరణించగా తల్లి కూలీ పని చేస్తుంది.ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో కొంత అప్పులు చేసి వివాహం నిర్వహించారు.ఇట్టి వివాహానికి తమవంతుగా లక్ష్మణ్‌కుమార్ రూ.5 వేలు,దినేష్ రూ.3 వేలు సాయం అందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# రైతులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు

## - కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని ప్రాంతంలోని రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తరలించకుండా నెలల తరబడి ఉండటంతో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలనుండి తరలించాలని జిల్లా కలెక్టర్‌ను వివరించి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వినతిపత్రం ఇచ్చిన నేపథ్యంలో బుధవారం మంథనిలో ఆర్టీఏ అధికారుల ద్వార లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపించే విధంగా చూడటం జరిగిందనికిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు



మంథని పెట్రోల్ బంక్ వద్ద ఆర్టీఏ అధికారులతో కలసి లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్‌ను కలసిన ఎమ్మెల్యే మంథని మండలంలో కొనుగోలు కేంద్రాల పరిస్థితిని వివరించటం జరిగిందన్నారు వెంటనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలనుండి మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరాడని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విజ్ఞప్తి మేరకు బుధవారం ఆర్టీఏ అదికారుల ద్వార కొనుగోలు కేంద్రాలకు లారీలను తరలించి ధాన్యాన్ని మిల్లులకు తరలించటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని రైతులకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఎల్లప్పుడు అండగా ఉంటాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పర్శవేన మోహన్‌తో పాటు లారీ యజమానులు, ఆర్టీఏ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన చల్లా

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన చాట్లపల్లి నవ్య ఎంబిబిఎస్ ఫలితాల్లో 1291ర్యాంకు సాధించి మెడికల్ సీటు దక్కించుకున్నందుకు బుధవారం నవ్యను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అభినందించారు. పేదింటికి చెందిన నవ్య కష్టపడి మెడికల్ సీటుసాధించటం ఎంతో అభినందనీయమన్నారు. మంచి డాక్టర్‌గా పేరుసంపాదించి పేదవారికి వైద్యం అందుబాటులోకి తీసుకరావాలని ఆయన కోరారు. ఆయన వెంట స్థానిక ఉపసర్పంచ్ మిట్ట శంకర్, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, రమేశ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి యువనాయకుడు సురభి

# నవీన్‌కు ఘన సన్మానం

ఇబ్రహీపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో బిజెపి నియోజకవర్గ నాయకుడు సురభి నవీన్‌కుమార్‌ను బుధవారం ఘనంగా శాలువతో సన్మానించారు. కాగా ఎంపి అర్వింద్ నిధుల నుంచి రూ.3లక్షల 54వేల నిధులను గ్రామంలో అభివృద్ధి పనులకు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సురభి నవీన్‌కు ఘన సన్మానం చేశారు. జనంలో మమేకమవుతూ ప్రజా సమస్యలపై బిజెపి యువ నాయకుడు సురభి నవీన్ పోరాడాతున్నారాని తెలిపారు. అనంతరం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సురభి నవీన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములకుర్తి గ్రామ ప్రజలు, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, విడిసి అధ్యక్షుడు వెంకటాద్రి, సభ్యులు అడువాల రాము, ఎల్ల శంకర్, బిజెపి నాయకులు మాలెపు శ్రీనివాస్, రాజరెడ్డి, వెంకటస్వామి, నరేంధర్, భర్మ నగేష్, నవీన్, గిన్నెల ఆశోక్, దామ శ్రావణ్, గుంటుక నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్‌పేట గ్రామానికి చెందిన క్యాతం రాజయ్య పిడుగు పాటుకు, మంచికట్ల నారాయణ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల స్నేహలత బుధవారం పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె వెంట ఎంపిపి కునమల్ల లక్ష్మి,ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,స్థానిక సర్పంచ్ గంగిరెడ్డి లింగమ్మ,రాజేశ్వర్‌రెడ్డి,యేలేటి కృష్ణరెడ్డి,సింహాచలం జగన్ పాల్గొన్నారు.

# రూట్ కాస్ అనాలసిస్‌పై శిక్షణా తరగతులు

## - ప్రారంభించిన సింగరేణి ఆర్జీ 2 జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి స్థాయిలో ఎంపిక చేసిన ఏజంట్లు, ఏరియా రక్షణ అధికారులు, మెన ఏజర్లు, రక్షణ అధికారులు, డిప్యూటీ మెనేజర్లకు, ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులకు ప్రమాదాలు జరుగు కారణాలపై విశ్లేషణ (రూట్ కాస్ అనాలసిస్) పై రెండు రోజుల శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ హాజరై ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులను రామగుండం రీజియన్, కొత్తగూడెం రీజియన్లలో పని చేస్తున్న ముఖ్య అధికారులకు మూడు బ్యాచ్‌లుగా ఈ నెల 30 వరకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక నిర్దిష్టమైన విధానంలో అంతర్గతంగా ప్రమాణాలకు అనుగుణంగా సింగరేణిలో ఉన్న అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో ప్రమాదాలను విశ్లేషించి, నివారణ చర్యతు తీసుకోవడానికి సింగరేణి నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ఈ శిక్షణ తరగతులు దోహద పడుతాయని జిఎం మనోహర్ అన్నారు. కార్యక్రమంలో డిజిఎం ఎస్ఎంటిసి ఎకెకె శర్మ, ఎస్ఓఎం ఎస్ఎంటిసి విజయ్‌కుమార్, అన్ని ఏరియాల నుంచి హాజరైన అధికారులున్నారు.

## ప్రజలు పరిసరాలను

# పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -మున్సిపల్ కమీషనర్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రాబోయే వర్షకాలం దృష్ట్యా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ సూచించారు. బుధవారం పట్టణంలోని 12వ, 16వ వార్డులలో జరుగుతున్న స్పెషల్ సానిటేషన్ పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమీషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెయిన్ డ్రైన్స్, మురికి నాళాలను జెసిబి ట్రాక్టర్ల ద్వారా చెత్తను తరలించినట్లు తెలిపారు. అదనంగా పారిశుద్ధ్య సిబ్బంది ఏర్పాటు చేసి వార్డులలో మురికి కాలువలు అడుగు నుండి తీయాలని సూచించారు. ప్రజలందరూ చెత్తను ఇంటి వద్దనే తడి, పొడిగా వేర్వేరు చేసి ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలనితెలిపారు. దుకాణ యాజమానులు వారి సామాన్లు రోడ్డుపై పెట్టి ప్రజలకు ఇబ్బంది కల్గించినచో కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. అలాగే రోడ్లపై ప్రచార బోర్డులు ఏర్పాటు చేసినచో తొలగించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజిబ్, వార్డు ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్‌కు ఎంపికైన టిబిజికెఎస్ ఎఎల్‌పి ఫిట్ సెక్రటరీ జక్కుల దామోదర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలో నివాసముండే టిబిజికెఎస్ ఆర్జీ 3, ఎఎల్‌పి బ్రాంచి సెక్రటరీ జక్కుల దామోదర్ డాక్టరేట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్శిటీ వారు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. టిబిజికెఎస్ ఆర్జీ 3, ఎఎల్‌పి బ్రాంచి సెక్రటరీ జక్కుల దామోదర్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్శిటీ గుర్తిస్తూ ఈ అవార్డును ప్రకటించింది. ఇప్పటికే జక్కుల దామోదర్ సింగరేణి సంస్థలో అనేక అవార్డులను అందుకున్నారు. ఆర్జీ 3 ఏరియా నుంచి ఉత్తమ కార్మికునిగా రెండు సార్లు, ఒకసారి ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపికైన అవార్డులు అందుకున్నారు. ఒకవైపు సింగరేణిలో విధులు నిర్వహిస్తూ, మరో వైపు ఉద్యోగిగా సంస్థలో పని చేస్తూ, ఇంకో వైపు సామాజికి సేవలను చేస్తున్నందుకు గాను ఈ ఆవార్డును ప్రకటించినట్లుగా పేర్కొన్నారు. ఈ నెల 27న తమిళనాడు రాష్ట్ర రాజధాని హుసూర్‌లో జరుగనున్న కార్యక్రమం సందర్భంగా ఆయన ఈ డాక్టరేట్‌ను అందుకోనున్నారు. కాగా జక్కుల దామోదర్ డాక్టరేట్‌కు ఎంపికవ్వడం పట్ల సింగరేణి అధికారులు, తోటి ఉద్యోగులు, టిబిజికెఎస్, ఇతర నాయకులు అభినందనలు తెలిపారు.

# పేదింటి అమ్మాయి వివాహానికి అండగా సిఎస్ఆర్ ఫౌండేషన్

## -బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న సిఎస్ఆర్ దంపతులు

## -గ్రామస్థులతో కలిసి రెండు రోజుల బస

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలం కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలో గ్రామస్థులు, సిఎస్ఆర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బొడ్రాయి ప్రతిష్టాపనతో పాటు గ్రామదేవతలను ప్రతిష్టించారు. మహిళలు పెద్ద ఎత్తున ఉరేగింపుగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్టించిన గ్రామంలో తొలి నిరుపేద మహిళ పెళ్ళి జరుగుతుందని గ్రామస్థులు సిఎస్ఆర్‌కు తెలుపగా వారి కుటుంబానికి వారి కుటుంబానికి అండగా సిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధినేత చెన్నమనేని శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పెళ్ళికూతురు ఇల్లెందుల రాజేశ్వరి తండ్రి రాజేశం కుటుంబానికి రూ.20వేల నగదుతో పాటు పట్టుచీరను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ దంపతులు, ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, సర్పంచ్ సరిత కమలాకర్, గ్రామ నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి

**జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా స్టాడింగ్ కమిటి సమావేశాలను జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత ట్రాన్స్ పోర్ట్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సిరిసిల్ల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అధికారులు ప్రజాప్రతి నిధులు భాగస్వామ్యంతో ప్రభుత్వ పథకాలను అందేలా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో పాడి అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్న దృష్ట్య అర్హులకు పాడి గేదెలు అందేలా చూడాలని అన్నారు. యూనిట్లు అందజేసే ముందు వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తే లాభాలు సోంతం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వ్యవసాయ సాంప్రదాయ పద్దతుల నుంచి బయటపడుతూ పంట మార్పిడి దృష్టి సారించి వ్యవసాయ అనుబంద రంగాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, తంగళపల్లి జడ్పీటిసి పూర్మాణి లింగారెడ్డి, బోయినపల్లి జడ్పీటిసి కత్తెరపాక ఉమ, గట్ల మీనయ్య, మ్యాకల రవి, గుగులోత్ కళావతి, తదితరులు జడ్పీ సిఈవో గౌతం రెడ్డి పాల్గొన్నారు.




# జిల్లెల్లలో కార్మికులకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలు వైద్య శిబిరాన్ని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ లేబర్ కార్డు కలిగి ఉన్న భవన నిర్మాణ కార్మిక సోదరులకు 50 రకాల పరీక్షలు ఉచితంగా చేయడం సంతోషకరమని అన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి అండగా నిలిచిన జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు

**- రూ. 5 వేలు ఆర్థికసాయం అందజేత**

తంగళపల్లి, ప్రభాతవార్త :



అరుదైన వ్యాధితో కాళ్ళు చచ్చుబడిపోయి మంచానికే పరిమితమైన తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామానికి చెందిన కాసాని భానుప్రసాద్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఎంపిటిసి బుస్స స్వప్న-లింగం చొరవతో భాను ప్రసాద్‌కు జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు జెగ్గాని మల్లేశం యాదవ్ మంగళవారం రాత్రి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి స్వప్న లింగములు మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం భాను ప్రసాద్‌కు సాయం అందించిన మల్లేశం యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భాను వైద్యానికి సుమారు ఆరు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని హైదరాబాద్ ఆసపత్రి వైద్యులు తెలిపారు అన్నారు. ఎవరైనా దాతలు భాను ప్రసాద్‌కు ఆర్థికసాయం అందజేయాలనుకుంటే 9700700755 నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బుస్స స్వప్న-లింగం, జిల్లా నాయకులు బొబ్బాల మల్లేశం యాదవ్, జగ్గాని జలెందర్ యాదవ్, గాదం సురేష్ యాదవ్, శివ, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధురాలు మృతి

**-చందాలతో అంత్యక్రియలు నిర్వహించిన స్థానికులు**

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో సింగిడి దేవవ్వ(83) అనే అనాధ వృద్ధురాలు మృతి చెందింది. పోలీసుల, స్థానికులు కథనం ప్రకారం..దేవవ్వకు ఎవ్వరూ లేరని,



కొద్ది రోజులుగా అనారోగ్యం బారిన పడిన వృద్ధురాలు రెండు రోజులుగా ఇంటి తలుపు తీయలేదు. అనుమానం వచ్చిన చుట్టు ప్రక్కల వారు అనుమానంతో ఇంటి తలుపులు చూసేసరికి దేవవ్వ విగితా జీవిగా పడిఉంది. పోలీసులకు సమాచారం అందించడంతో ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. దేవవ్వ మృతి పై ఎటువంటి ఫిర్యాదు స్థానికులు ఇవ్వలేదని ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దేవవ్వ అంత్యక్రియలకు స్థానికులు చందాలు పోగు చేసి కార్యక్రమం నిర్వహించారు.

# బిజెపి బలోపేతానికి కృషిచేయాలి

**- జిల్లా అధ్యక్షులు రామకృష్ణ**

చందుర్తి, ప్రభాతవార్త :



బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు చిత్తశుద్దితో పనిచేయాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బుధవారం బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంజరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ రానున్న కాలం బిజెపి పార్టీకి చాలా చాలా ముఖ్యమైనది, బిజెపి రాష్ట్ర, కేంద్ర నాయకత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంతో విస్తృతంగా ప్రజల్లోకి మరింతగా చొచ్చుకొని పోవాలని, రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందేనన్నారు. టిఆర ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ఇంచార్జి గంగాడి మోహన్‌రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, పార్లమెంట్ కోకన్వీనర్లు క్యాతం దశరథరెడ్డి, ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రేగుల మల్లికార్జున్, రెడ్డబోయిన గోపి, వేములవాడ ఎంపీపీ బండ మల్లేశం, అసెంబ్లీ కన్వీనర్‌లు మార్త సత్తయ్య, కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, చందుర్తి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ విజయాల పుస్తకం అందజేత

వేములవాడ, ప్రభాతవార్త :



దేశ ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనలో ప్రభుత్వ విజయాలపై రూపొందించిన పుస్తకాన్ని వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్‌కు జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్‌రావు, బండ మల్లేశం, బాలరాజు ఉన్నారు

# ఆపదలో అండగా నిలిచిన స్నేహితులు

**- మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత**

తంగళపల్లి, ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మిత్రుని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. ఈ మేరకు తంగళపల్లి మండలంలోని దేశాయ్‌పల్లె గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాల్‌రెడ్డి కుటుంబానికి అతని మిత్రులు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. తమ ఆప్త మిత్రుడి అకాల మరణంతో ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు సోషల్ మీడియా ద్వారా వారు సేకరించిన రూ.53000 వేల ఆర్థికసాయాన్ని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్, చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము, వెగ్గళం శ్రీనులు బాల్‌రెడ్డి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరు చిన్న ఆడపిల్లలు ఉన్న నిరుపేద అయిన బాల్‌రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు పది సాధారణ కాన్పులు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు 10 సాధారణ కాన్పులు చేయగా, ఇందులో ఆరుగురు మగ పిల్లలు, నలుగురు ఆడ పిల్లలు జన్మించినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ మహేష్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెలివరీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బందిని అభినందించారు. మొదటి కాన్పులో నార్మల్ డెలివరీ అయి ఆడబిడ్డ జని మ్మస్తే ఉయ్యాల అందజేస్తున్నట్లు తెలిపారు. వేములవాడ, చుట్టుపక్కల మండలాల ప్రజలు ఏరియా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైత్య సుధ, సంతోష్‌చారి, తిరుపతి, బింధు, జ్యోతి, ఆఫీస్ సూపరిండెంట్ నాగరాజు, హెడ్ నర్స్ స్టెల్లా, స్టాఫ్ నర్స్ భాగ్యలక్ష్మి, లక్ష్మిదేవరకొండ, అరుణ సాయి, జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రణాళికతో అమలు చేయాలి**
**గతం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేసాం**
**రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చర్యలు**
**ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వీడియో కాన్ఫరెన్స్**






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో రైతులు పండించిన పంటను ప్రణాళికబద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని రైస్ మిల్లర్లకు అలాట్ చేసిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీంధర్ సింగ్, పౌర సరఫరాల కమిషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరంలో 4.5 లక్షల రైతుల నుంచి 28 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తు ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుంచి 38 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోవద్దనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థల సమస్య ఉందని, దీనివల్ల లారీల మూమెంట్, మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యం అవుతుందని, దీనిని నివారించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోడౌన్లో భద్రపరచాలని, జిల్లాలో ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలని మంత్రి ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా అలాట్ చేసిన రైస్‌మిల్లులు తప్పనిసరిగా ధాన్యం దిగుమతి చేసుకునేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో ధాన్యం దిగుబడి చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతిరోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, జిల్లా సహకార అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీఏఎస్‌కే ఆధ్వర్యంలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ విద్యార్థినులు మెడికో హెల్త్‌కేర్ సంస్థకు ఎంపిక




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి ఆధ్వర్యంలో మెడికో హెల్త్‌కేర్ సర్వీసెస్ అండ్ టెక్నాలజీస్ సంస్థకు తెలంగాణ వ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులకు నిర్వహించిన ఉద్యోగ నియామక ప్రక్రియలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థినులు ఎంపిక అయ్యారని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వీ.రంవీందర్‌రెడ్డి ఎంపికైనా విద్యార్థినులకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తమమైన శిక్షణ, చక్కని ప్రణాళిక, పటిష్టమైన కార్యాచరణ ద్వారా విద్యార్థులు, ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అనేక పోటీ పరీక్షలతో పాటు, ప్రాంగణ నియామకాలలో సులువుగా ఉద్యోగాలకు ఎంపికవుతారన్నారని తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైనా విద్యార్థులను టాస్క్ జిల్లా పౌర సంబంధాల మేనేజర్ గంగాప్రసాద్, కంపెనీ ప్రతినిధి అభిలాష్ బృందం, కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ జి.చంద్రశేఖర్‌రెడ్డి, టీపీఓ డాక్టర్ విజయలక్ష్మీ, అధ్యాపకులు అభినందించారు.

## ఓపెన్ కాస్ట్ సందర్శించిన సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్

**గోదావరిఖని, ప్రభాతవార్త** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని మేడిపల్లి ఓపెన్ కాస్ట్‌ను సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ఓబి బెంచ్‌లను, పిఓపి ప్లాంట్, ఎంసెండ్ ప్లాంట్, సిఎ లాండ్‌ను పరిశీలించారు. కొత్తగూడెం (వికె) వెంకటేష్ ఓపెన్ కాస్ట్ విస్తరణ చేపట్టేందుకు పర్యావరణ అనుమతుల కోసం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ఏరియాకు సంబంధించిన భూమికి బదులు భూమి ఇచ్చే సాధ్య సాధ్యముల అంశాలను పరిగణలోకి తీసుకొనేందుకు, మేడిపల్లి ఓపెన్ కాస్ట్ కోసం సింగరేణి స్వాధీన పరుచుకున్న భూములు ఏదేని అన్యాక్రాంతం అయ్యాయా... హద్దులన్ని క్రమబద్ధీకరణలో ఉన్నాయా అనే వివిధ అంశాలపై పరిశీలించారు. కార్యక్రమంలో జిఎం ఆర్అండ్‌డి కార్పొరేట్ ఎండి.సుభానీ, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, అధికారులు బానోతు సైదులు, మల్లికార్జున్ యాదవ్, బాలసు బ్రహ్మణ్యం, ప్రభాకర్ తదితరులున్నారు.

# తాలు పేరిట.. తరుగు తీస్తే... తాటతీస్తాం

**- సిపి రంగనాథ్**

**- రైతులకు అండగా పోలీసులు.. గ్రామగ్రామాన బ్యానర్ల ఏర్పాటు**

**జమ్మికుంట, ప్రభాతవార్త:** రైతులు తమ రక్తాన్ని చమటగా మార్చి అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొని పండించిన వరిధాన్యాన్ని ఇటు ప్రభుత్వ సంస్థలు ఐకెపి.. సహకార సంఘాలు ప్రైవేట్ క్యాన్వసింగ్ బ్రోకర్లు, దళారులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లఘించి తాలు పేరిట, తేమ పేరిట, మట్టిపెల్లల పేరిట రైతుల నుండి తూకాలలో తరుగు తీస్తే.. తప్పులు చేసేవారి తాటతీస్తామని హన్మకొండ జిల్లా పోలీస్ కమీషనర్ ఎ.వి.రంగనాథ్ రైతులను దోచుకునేవారిని బ్యానర్ల ద్వారా, పోస్టర్ల ద్వారా గ్రామాలలో ప్రచారం చేయించి హెచ్చరికలు జారీ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, వీణవంక మండలాలు కరీంనగర్ జిల్లా పరిధిలోకి రాగ, కమాలాపూర్ మండలం జిల్లాల పునర్విభజనలో హన్మకొండ జిల్లాలో చేరిపోయింది. గత 20రోజులుగా నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో ధాన్యం కొనుగోళ్లలో ఇటు ప్రభుత్వ అనుబంధ సంస్థలైన ఐకెపి, సింగిల్‌విండోలతో పాటు క్యాన్వసింగ్ బ్రోకర్లు, మధ్య దళారులు రైతుల నుండి 40కిలోల బస్తాకు 3కిలోల నుండి 4కిలోల తరుగు తీస్తూ ఒక క్వింటాల్‌కు 8-10 కిలోలు తరుగు తీస్తుండడంతో రైతులు నియోజకవర్గంలో సర్వత్ర నిరసనలు వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చారు. ముఖ్యంగా కమాలాపూర్ మండలంలో కమాలాపూర్, గూడూరు మరిన్ని గ్రామాలలో తరుగు పేరిట తమ కష్టార్జితాన్ని దోచుకుంటున్నారని రైతులు ధర్నాలు చేసారు. దీనితో జిల్లా సిపికి ప్రతికలు, టివీలలో వచ్చిన కథనాలు, స్పెషల్ బ్రాంచి నివేదికలు సిపి దృష్టికి పోవడంతో రైతుల ఆవేదనను మానవీయకోణంలో పరిశీలించిన హన్మకొండ జిల్లా పోలీస్ కమీషనర్ రంగనాథ్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలలో కొనుగోలుదారులను హెచ్చరిస్తూ రైతులకు బాసటగా నిలిచారు. మంగళవారం రాత్రి కమాలాపూర్ మండలంలోని అన్ని ఐకెపి సెంటర్‌ల వద్ద, సింగిల్ విండోల వద్ద బ్యానర్లను కట్టించారు. రైతులను దోచుకునే ఎలాంటి వారినైనా చట్టరిత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సిపి రంగనాథ్ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి కొనుగోళ్లు జరగాలని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించబోమని సిపి రంగనాథ్ జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లకు ఆధేశాలు జారీ చేసారు.








తరుగు తీస్తే సమాచారం ఇవ్వండి... రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న సూచనల మేరకు రైతులు ప్రభుత్వ మద్దతు ధరలైన గ్రేడ్-ఎ రకానికి 2060 రూపాయలు, సాధరణ రకానికి 2040 రూపాయలకంటే తక్కువ చెల్లించిన, ఎలాంటి ఇబ్బందులకు గురి చేసిన వీడియోలు, ఫోటోలు తీసి పోలీసు అధికారులకు వాట్సాప్ నెంబర్‌కు పంపించాలని సిపి బ్యానర్లలో పేర్కొన్నారు. రైతుల తీసుకువచ్చిన ధాన్యం తాలు పేరుతో.. ప్రభుత్వ నిబంధనల మేరకు కాకుండా తూకంలో ఎక్కువ తరుగు తీసిన ధాన్యం నాణ్యతను తక్కువగా చూపించి తూకంలో తరుగు తీసిన ధాన్యం తూకం వేసే ధర్మ కాంటాల వద్ద సిబ్బంది డబ్బుల వసూళ్లకు పాల్పడిన రైతులను ఇతరత్ర ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఇబ్బందులకు గురి చేసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమీషనర్ రంగనాథ్ బ్యానర్లలో పేర్కొన్నారు. దీనితో కమాలాపూర్ మండలంలోని రైతులలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. చాలా కాలం తర్వాత పోలీసులు రైతుల పక్షాన నిలబడడంతో ఆనందోత్సవంలో మునిగిపోతున్నారు. ఒక 15రోజుల ముందు పోలీస్ శాఖ ఈ ఆధేశాలు జారీ చేసి ఉంటే రైతులకు మరింత మేలు జరిగి ఉండేదని మండంలోని పలు గ్రామాలలో రైతులు వాపోతున్నారు. ఎదిఏమైనప్పటికి రైతుల పక్షాన హన్మకొండ జిల్లా పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని, సిపి రంగనాథ్‌కు కమాలాపూర్ మండల రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ధాన్యం కొనుగోలులో రైతుకు నష్టం జరిగితే ఈక్రింది నెంబర్‌కు వాట్సాప్‌కానీ, ఫోన్ కానీ చేయండి అంటూ సిపి పలు నెంబర్లు విడుదల చేసారు.

| | |
|---|---|
| పోలీస్ కమీషనర్ | - 8712685100 |
| స్పెషల్ బ్రాంచ్ ఎసిపి | - 8712685101 |
| డిసిపి సెంట్రల్ జోన్ | - 8712685111 |
| ఎసిపి ఖాజీపేట్ | - 8712685121 |
| ఎస్‌హెచ్‌వో కమాలాపూర్ | - 8712685125 |
| ఎస్ఐ కమాలాపూర్ | - 8712685249 |

నెంబర్లు ప్రకటించారు. ఈ మాదిరిగానే హుజురాబాద్ నియోజకవర్గంలోని మిగతా మండలాలలో రైతులు తరుగు పేరిట, తూకాల పేరిట రైతులు దోపిడికి గురికాకుండా ఉండాలంటే కరీంనగర్ జిల్లా పోలీసులు రైతుల కోసం అండగా నిలిచి ఫ్రెండ్లీ పోలీస్‌గా నిలవాలని ఈ ప్రాంత రైతులు కోరుకుంటున్నారు. బుధవారం కమాలాపూర్ మండలంలో ధాన్యం కొనుగోళ్లు, తూకాలు సర్కాస్‌లో తీగమీద నడిచినట్లు నిబంధనలకు లోబడి కొనసాగాయి.

# నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన పౌరసరఫరాల ఎస్పీ

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** నాగారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం కొనుగోలు చేయటంలో ఆలస్యం అవుతుందని ఇక్కడ ధాన్యాన్ని కటింగ్ పేరుతో కోతపెడుతున్నారని స్థానిక సర్పంచ్ బూడిద మల్లేశ్ రాష్ట్ర పౌరసరఫరాల చైర్మన్ రవీందర్‌సింగ్‌కు ఫోన్‌ద్వార వివరించగా బుధవారం పౌరసరఫరాల శాఖ ఎస్పీప్రభాకర్‌తో పాటు విజిలెన్సు అధికారులు కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు రైతులతో మాట్లాడగా రైతులు తమ ధాన్యం కొనుగోలు తరువాత తమకు ఏలాంటి రశీదులు ఇవ్వటం లేదని వారు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రం ఇంఛార్జీ రవి నుండి రైస్‌మిల్లర్లపైన ఫిర్యాదు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు కొనుగోలు కేంద్రం ట్రక్‌షీట్లలో ధాన్యం బస్తాలకి,మిల్లర్లకి పంపించిన ధాన్యం బస్తాలకు వ్యత్యాసాన్ని గుర్తించి మిల్లర్లపైన అగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం నుండి తరుగు తీస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ బూడిద మల్లేశ్, తో పాటు పుడ్ఇన్స్పెక్టర్, పంచాయితీ కార్యదర్శి, విజిలెన్సు అధికారులు పాల్గొన్నారు.

# లారీల కొరత సమస్యను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్‌ను కోరిన సింగిల్విండో పాలకవర్గం**

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి సింగిల్విండో పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సమస్యలను పరిష్కరించాలని చందుర్తి సింగిల్విండో పాలకవర్గం బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు జిల్లా సహకార అధికారి బుద్ద నాయకుడుకు వినతిపత్రం అందజేశారు. చందుర్తి సొసైటీ పరిధిలో ధాన్యం తరలించడానికి లారీల సమస్య తీవ్రంగా ఉందని అదేవిధంగా మిల్లర్లు రెండు మూడు రోజుల వరకు ధాన్యాన్ని దిగుమతి చేసుకోకపోవడం వలన ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. చందుర్తి సింగిల్విండోకు 25 లారీలకు పెంచాలని కోరగా దీనికి జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చైర్మన్ తిప్పని శ్రీనివాస్ తెలిపారు. వర్షాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పుల్కం మోహన్, సింగిల్విండో డైరెక్టర్లు మొగిలి రవి, గుడిసె రమేష్, అంచ



శ్రీహరిరెడ్డి, చింతపంటి రామస్వామి, పుల్కం లచ్చయ్య, నాగం శ్రీనివాస్, నగరం శోభాశంకర్ పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌ను ఓడించే సత్తా బిజెపికే ఉంది

మొదటి పేజి తరువాయి..



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌ను ఓడించే సత్తా బిజెపికే ఉందని నిజామాబాద్ సెగ్మెంట్లలోని అన్ని నియోజకవర్గాలలో బిజెపి ఆధికారంలోకి రావడం ఖాయమని నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి తెలిపారు. బుధవారం పట్టణంలోని వాసవిగార్డెన్స్‌లో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి, జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణలు హాజరై బిజెపి పార్టీ కార్యకర్తలకు రాబోయే ఎన్నికల్లో ఎదుర్కొనున్న సవరణను వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ తీర్మాన కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి తీర్మాన కాపీని చదివి బిజెపి పార్టీ వ్యవసాయ తీర్మాన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను గ్రామ గ్రామాన తీసుకెళ్ళి అవగాహన చేయాలని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తొక్కిన విధానాన్ని గురించి వివరించాలని బిఆర్‌ఎస్ పార్టీ ఆధినేత కెసిఆర్ చేస్తున్న అవినీతి పాలన గురించి వివరించారు. అనంతరం ఎంపి అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఆధికారంలోకి వస్తుందని బిజెపి గెలుపుని ప్రజలు బలంగా కోరుకుంటున్నారాని బిజెపి గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేసేందుకు తయారుగా ఉన్నారాని తెలిపారు. ఎన్నికల్లో బిజెపి పక్షాన ఏ అభ్యర్థికా టికెట్ ఇవ్వాలన్నది ప్రధాని నిర్ణయిస్తారాని టికెట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతినిధులు టికెట్ ఎవరికి ఇవ్వాలో నిర్ణయిస్తారాని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త గెలుపుకై సైనికుడిలా ముందుండాలని కోరారు. బిజెపి డిమాండ్లైన లక్ష రూ.ల ఋణమాఫీ, ఫైసల్ ప్రధాన మంత్రి ఫైసల్ భీమాయోజన అమలు చేయాలని రాజకీయ దురుద్దేశ్యంతో ఈ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలేదని తెలిపారు. అలాగే ఆకాల వర్షంతో నష్టపోయిన మామిడి, వరి, మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, తేమ పేరుతో ఐదు కిలోల కటింగ్ చేస్తున్న రైస్‌మిల్లర్ల దోపిడిని అరికట్టాలి, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని, కథలాపూర్ మండలంలో సురమ్మప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, బోగ శ్రావణి, జిల్లా ఇంచార్జి చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు మధుకర్, రాగల సత్యనారాయణ, సురభి నవీన్‌కుమార్, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, దొనికెల నవీన్, కస్తూరి సత్యం, మీనా, విజయ్, గౌతమ్, రఘు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టేలా శ్రీవారు దీవించాలి

**- శ్రీవారిని వేడుకున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ తెలంగాణలో జరుగనున్న ఎన్నికల్లో మళ్లీ ఘన విజయం సాధించాలని తిరుమల శ్రీవారిని రామగుండం ఎమ్మెల్యే



కోరుకంటి చందర్ వేడుకున్నారు. బుధవారం తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంకెసిఆర్ నాయకత్వంలో దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని, రాబోయే ఎన్నికల్లో మరో మారు టిఆర్‌ఎస్ పార్టీ విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టేలా, కెసిఆర్ తెలంగాణకు మళ్లీ పరిపాలన అందించేలా వెంకటేశ్వర స్వామి వారు ఆశీర్వదించాలని వేడుకున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ ఆశీస్సులతో రామగుండం నియోజక వర్గంలో మెడికల్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నూతనంగా రోడ్లు, ప్రధాన కూడళ్ల సుందరీకరణ పూర్తి చేశామని చెప్పారు. రామగుండం నియోజక వర్గంలో ఐటి, ఇండస్ట్రీయల్ పార్కును మంత్రి కెటిఆర్ ఏర్పాటు చేయనున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గ ప్రజలకు పరిపాలన అందించే భాగ్యం, అదృష్టాన్ని ప్రసాదించాలని రామగుండం నియోజక వర్గంలో చేపడుతున్న శ్రీ వెంకటేశ్వర ఆలయం పూర్తి కావాలని స్వామివారిని ఎమ్మెల్యే వేడుకున్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని స్వామివారి ప్రసాదించాలని వేడుకున్నారు.

## దళిత బంధును లబ్ధిదారులు

# సద్వినియోగం చేసుకోవాలి

**- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**



**వీణవంక, ప్రభాత వార్త:** దళిత బంధు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దళిత బంధు యూనిట్స్‌ను పరిశీలించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడివో కార్యాలయంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. క్లస్టర్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి మొదటి విడత లబ్ధిపొందిన లబ్ధిదారులకు రెండో విడత నిధులు త్వరలోనే మంజూరు చేస్తామని తెలిపారు. పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లబ్ధిపొందాలని సూచించారు. వారి వెంట అదనపు ఈడీ నాగార్జున, సురేష్, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో

# ఆర్‌ఎంపి, పిఎంపి సేవలు అత్యవసరం

**- చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్**



**గంగాధర ప్రభాతవార్త:** గంగాధర మండలంలోని బూర్గుపల్లి ఎమ్మెల్యే క్యాంపు లో చొప్పదండి నియోజక వర్గ స్థాయిఆరు మండలాల ఆర్‌ఎంపి పిఎంపి అద్యక్ష కార్యదర్శులతో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉంటూ వారికి ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడుతున్న ఆర్‌ఎంపి, పిఎంపి ల సేవలు అమోఘమని కొనియాడారు. చొప్పదండి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో దాదాపు 400 మంది ఆర్‌ఎంపి, పిఎంపిలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ప్రథమ చికిత్స అందించి తదుపరి ఆరోగ్య చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలకు పంపిస్తున్నారని అన్నారు. రాత్రి సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో పాటు వారి వెంటె వుంటూ చికిత్స అందవే వరకు ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపి., పిఎంపిలు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలోని వ్యాధిగ్రస్తులకు అన్నదానం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** స్థానిక అచీవర్స్ పాఠశాల అధినేత సిహెచ్.వెంకటేశ్వర్లు కుమార్తె డాక్టర్ మాన్విని స్మృత్యర్థం జిల్లా ప్రధానాసుపత్రిలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది అన్నదాన వారోత్సవాలు బుధవారం ప్రారంభించారు. ఆసుపత్రిలోని వ్యాధిగ్రస్తులు వారి బంధువులకు 150 మందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరోసా అధ్యక్షులు అకినపెల్లి నాగరాజు, సిహెచ్.హర్షిత్, విజయప్రసాద్, షరీఫ్, లక్ష్మీప్రియ, వనిత, రుగ్నా తదితరులు పాల్గొన్నారు.




# తనుగులలో ఘనంగా గ్రామ దేవతల బొడ్రాయి ఉత్సవాలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
మండలంలోని తనుగుల గ్రామంలో మూడు రోజుల పాటు సాగిన భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి ఉత్సవాలు బుధవారం పోచమ్మ తల్లి బోనాలతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఉదయం అర్చకులు వల్లూరి పవన్ కుమార్, వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కిక్కిరిసిన మహిళ భక్తుల మధ్య గుమ్మడి కాయ పూజ, యంత్ర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ



నిర్వహించారు. సాయంత్రం పోచమ్మ బోనాలను మహిళలు ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి సమర్పించారు. గ్రామంలోని మహిళలు తలపై బోనాలను పెట్టుకుని, డప్పు చప్పుళ్ళతో, శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకుని అమ్మవారి ఆలయం చుట్టూ చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుముల వసంత రామస్వామి, ఎంపిటిసి వాసాల నిరోషా రామస్వామి, గ్రామస్థులు కాసార్ల రాజిరెడ్డి, బొల్లు వెంకట్ రెడ్డి, జక్కే సంపత్, తాళ్ళపల్లి శంకరయ్య, గట్టు రాంచందర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ



**రామడుగు ప్రభాతవార్త:**
రెడ్డి సంఘాల డిమాండ్ల పరిష్కారం కోసం వచ్చేనెల 6 న కరీంనగర్ పట్టణంలోని ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రెడ్డి కుల బాంధవులందరూ అదిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరుతూ దత్తోజిపేట వెంకట్రావుపల్లి దేశరాజుపల్లి గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ 2018 ఎన్నికల మేనిపెస్టోలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఐదువేల కోట్లతో కూడిన రెడ్డి కార్పోరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు ఐదువేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించాలని పేద రెడ్డిలకు విదేశీ విద్యా నిధిని తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేవిధంగా ప్రతి రైతు కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఆరోగ్య భద్రతతోపాటు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయినికి అనుసందానం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా అద్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అద్యక్షులు బండ అజయ్ రెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యాక్షులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర జిల్లా రెడ్డి సంఘం నాయకులు శరత్‌చంద్రరెడ్డి, రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల రెడ్డి సంఘాల నాయకులు సుగణాకర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గోవర్దన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, అనంతరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల అనుగ్రహంతో తనుగుల గ్రామ ప్రజలు సుబిక్షంగా ఉండాలి

**- టిటిడిసి చైర్మన్ గెల్లు సతీమణి శ్వేత**



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
గ్రామ దేవతల అనుగ్రహంతో తనుగుల గ్రామ ప్రజలు సుబిక్షంగా ఉండాలని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సతీమణి గెల్లు శ్వేత అన్నారు. జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో భూలక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో గెల్లు శ్వేత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల చల్లని చూపు గ్రామ ప్రజలపై నుండి గ్రామ ప్రజలు పాడి పంటలతో సంతోషాలతో జీవించాలని ఆమె గ్రామ దేవతలను సంతోషాలతో జీవించాలని ఆమె గ్రామ దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తనుగుల గ్రామ సర్పంచ్ చిలుముల వసంత రామస్వామి, ఎంపిటిసి వాసాల నిరోషా రామస్వామి, ఉప సర్పంచ్ గాజ మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గాజ సురేష్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్, బిఆర్ఎస్వీ నాయకులు రామ్ మోహన్ రెడ్డి, రాజశేఖర్, చింటూ, వెంకటేష్, నరేష్, మహేష్, రాజేష్, కుమార్, పవన్, సాయి, విష్ణు, రవి, రాజు, సన్ని, రాజయ్య, గణేష్, హర్షవర్ధన్, మౌటం మురళీ కృష్ణ, చిన్నాల శ్రీకాంత్, ఆవుల తిరుపతి, పర్లపల్లి నాగరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందించిన బల్మూరి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అబాది జమ్మికుంటలో పోతిరెడ్డి సందీప్ కాంగ్రెస్ కార్యకర్త గత సంవత్సరం క్రితం ఇల్లందకుటంలో మోటర్ సైకిల్ ఆక్సిడెంట్ లో మృతి చెందగా బుధవారం ఆబాది జమ్మికుంటలో మృతుని సంవత్సరికం నిర్వహించబడుతున్న సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ ఆర్థిక సహాయం రూ. 10వేల అందజేశారు. అబాది జమ్మికుంటలో సందీప్ తల్లిదండ్రులు పోతిరెడ్డి మల్లయ్య పద్మకు స్థానిక జమ్మికుంట నాయకులతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ.... సందీప్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. సందీప్ కాంగ్రెస్ పార్టీ ఎన్రోల్మెంట్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా మెజార్టీ సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. పోతిరెడ్డి సందీప్ కు శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుర్ర కుమార్ గౌడ్, నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, గురవు మురళి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే



**చొప్పదండి ప్రబాతవార్త:**
పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు సుంకె రవిశంకర్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ఆడబిడ్డలకు వరంలా ఉందని, కెసిఆర్ పెళ్ళిళ్లకు ఆర్థిక ఇబ్బందులు ఉండోద్దనే లక్ష్యంతోనే కళ్యాణలక్ష్మిని ప్రవేశపెట్టారని అన్నారు. 52 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, మండల తహసీల్దార్ అంబటి రజిత, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వెల్మ నాగిరెడ్డి, తోడేటి డేవిడ్, స్వామిరెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గాండ్ల లక్ష్మణ్, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, భక్తు కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూత



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు ఆర్థిక చేయుతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు దీకొండ శ్రీనివాస్ ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఐదువేల రూపాయలు, దీకొండ సుజాత ఎండదెబ్బతో మృతిచెందగా వారి కుటుంబానికి ఐదువేల రూపాయలు, పేరం గంగమ్మ పేరం బక్కయ్యల జ్ఞాపకర్థం వారి కుమారుడు పేరం కిషన్ ఈ నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్బంగా ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, ఫ్యాక్స్ డైరెక్టర్ గజ్జెల శంకర్, వార్డు సభ్యులు గసికంటి సొనియా కుమార్, దీకొండ సురేష్, దీకొండ ప్రభాకర్, సిరవేణి శ్రీనివాస్, పోచయ్య, రాజయ్య, రాజు, లింగయ్య, లచ్చయ్య, అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే రైతులకు అందించాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**



ఆహర్నిశలు శ్రమించే అన్నదాతను మోసం చేసే ప్రయత్నం ఎవరు చేయవద్దని నాణ్యమైన విత్తనాలను పురుగుల మందులను, ఎరువులను అందించాలని మండల తహసీల్దార్ అంబటి రజిత ఎస్సై ఉపేంద్రచారి మండల వ్యవసాయ శాఖ అధికారి వంశీకృష్ణ విత్తన పురుగు మందుల ఎరువుల డీలర్లతో అన్నారు. నఖిలి విత్తనాలను గాని, నఖిలి పురుగుల మందులు గాని విక్రయలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా విత్తనాలను ఎరువులను అందించాలని సూచించారు.

# ఎంపిడిఓ, సీనియర్ అసిస్టెంట్ మధ్య వార్ - ఎంపిపి ఫైర్

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

పాలకుర్తి ఎంపిడిఓ కార్యాలయంలో సిబ్బంది మధ్య తలెత్తిన అభిప్రాయ బేధాలు ముదిరి పాకాన పడ్డాయి. గత కొన్ని నెలల నుంచి చాప కింద నీరులా ఉన్న అభిప్రాయ బేధాలు శృతి మించడంతో తెరకెక్కాయి. ఎంపిడిఓ, సీనియర్ అసిస్టెంట్‌కు మధ్య నడుస్తున్న ప్రచ్ఛన్న యుద్ధం బహిర్గతమయ్యాయి. దీంతో ఎంపిపి అనసూయ రాంరెడ్డి ఎంపిడిఓను పద్ధతి మార్చుకోవాలని, కలిసి కట్టుగా అభివృద్ధిపైన దృష్టి సారించాలని హెచ్చరించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గత కొన్ని నెలల క్రితం ఎంపిడిఓగా వచ్చిన లలితకు అదే కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ దాడి శ్రీనివాస్‌కు మధ్య అభిప్రాయ బేధాలు వచ్చాయి. తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం శ్రీనివాస్ ఇటీవల లీవ్‌లో వెళ్లారు. లీవ్‌లో వెళ్లే ముందు ఎంపిడిఓకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నం చేశారు. కానీ ఆ ప్రయత్నాలు ఫలించకపోవడంతో అదే కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తన తోటి సిబ్బంది ద్వారా ఎంపిడిఓకు సమాచారాన్ని అందించారు. లీవ్ ముగిసిన తరువాత ఇటీవల తన విధులకు యథావిధిగా వచ్చారు. జాయినింగ్ లెటర్ ఇచ్చేందుకు చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. ఈ అభిప్రాయ బేధాలతో ఆఫీస్‌లో సిబ్బంది గ్రూప్‌లుగా విడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. లీవ్‌లో వెళ్లడం తన ప్రాథమిక హక్కు అయినప్పటికీ ఎంపిడిఓ తనను ఉద్దేశ పూర్వకంగానే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తన అధికారుల వద్ద, తోటి సిబ్బంది వద్ద వాపోతున్నారు. ఇదే విషయాన్ని ఆయన మంగళవారం ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి ఎంపిడిఓ పైన తన అసంతృప్తి వ్యక్తం చేశారు. కలిసి పని చేయాల్సింది పోయి తగాదాలు పెట్టుకోవడం ఎంత వరకు సమంజసమని ఎంపిడిఓను ప్రశ్నించారు. ఎంపిడిఓ కార్యాలయంపై తనకు కొన్ని నెలల నుంచి పలు ఆరోపణలు వినపడుతున్నాయని, అటు ఎంబి రికార్డుల పేరుతో, ఇటు పెన్షన్ల పేరుతో ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నట్లు సర్పంచ్‌లు తన దృష్టికి తీసుకు వచ్చారని ఎంపిపి అనసూయ రాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో తాను మరో సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో అన్ని విషయాలపై రివ్యూ నిర్వహిస్తానని అన్నారు. ఇప్పటికైనా ప్రజల సంక్షేమం, అభివృద్ధిపైన దృష్టి పెట్టి పని చేయాలని ఆమె వారిని హెచ్చరించారు.

# అక్రమంగా తరలిస్తున్న మట్టి లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను రంగాపూర్ క్రాస్ రోడ్డు వద్ద రాఘవాపూర్ గ్రామస్తులు అడ్డుకున్నారు. రాఘవాపూర్ నుంచి మట్టి అక్రమ రవాణాపై గత పది రోజులుగా రాఘవాపూర్ గ్రామస్తులు జిల్లా మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో మంగళవారం గ్రామ పనంచాయతీ వద్ద సమావేశమైన గ్రామస్తులు అక్రమ మట్టి రవాణాపై గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలను ప్రశ్నించారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో తిరిగి బుధవారం జిల్లా మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి నేరుగా వెళ్లి మట్టిని తరలిస్తున్న టిప్పర్లను అడ్డుకున్నారు. రాఘవాపూర్ గ్రామ శివారు నుంచి వందలాది టిప్పర్ల ద్వారా రంగాపనూర్ మీదుగా సబితం, రాఘవాపూర్ శివారులో ఉన్న ఇటుక బట్టీలకు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఎస్ఆర్ఎస్పి కేనాల్ మీదుగా పెద్దపల్లి-మంథని రహదారిని కలిసే చోట రాఘవాపూర్ గ్రామస్తులు మట్టి టిప్పర్లను అడ్డుకొని అధికారులకు సమాచారం అందించారు. గ్రామస్తులకు ప్రజాహిత వేదిక నాయకులు సంఘీభావం తెలిపారు. మైనింగ్, ట్రాన్స్‌పోర్టు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌పోర్టు విజిలెన్స్ అధికారి ఫారూక్ మాట్లాడుతూ రాఘవాపూర్ గ్రామస్తులు పట్టుకున్న వాహనాలకు సంబంధించిన పేపర్స్ పరిశీలించి, బరువు, తూకం వేయించి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజాహిత వేదిక నాయకులు, సీనియర్ న్యాయవాది సి.సత్యనారాయణ రెడ్డి, ఓదెల జడ్పిటిసి గంట రాములు మాట్లాడుతూ చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్న రాఘవాపూర్ గ్రామస్తులను అభినందించారు. అక్రమ మట్టి దందాపై గత పది రోజులుగా అధికారులకు ఫిర్యాదు చేస్తూ బుధవారం వాహనాలను అడ్డుకోవడం అభినందనీయమని అన్నారు. అక్రమ మట్టి దందా వెనుక స్థానిక ఎమ్మెల్యే హస్తముందని వారు ఆరోపించారు. రాఘవాపూర్ గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు స్పందించకపోవడం పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. ఇంత బహిరంగంగా సహజ వనరులను అక్రమంగా తరలిస్తున్న, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉందని స్పష్టమవుతుందని అన్నారు. సహజ వనరులను రక్షించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టుకున్న టిప్పర్లను పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపడుతున్న సింగరేణి

## - సింగరేణి ఆర్జీ 2 జిఎంఎ.మనోహర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి పర్యావరణ హితమైన అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఆర్జీ 2 జిఎంఎ. మనోహర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రోజు ఒక విషయంపై అవగాహన కల్పించడంలో భాగంగా నీరు, ఎనర్జీపై అవగాహన కల్పించి, ఉద్యోగులచే పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇ.కనకజ్యోతి జిఎం ఆఫీస్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. సింగరేణి యాజమాన్యం నీటిని రిసైకిల్ చేసే విధానాన్ని ఏర్పాటు చేస్తూ ప్లాంట్లను నెలకొల్పడం జరుగుతుందని, సోలార్ విద్యుత్ తయారీలో ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎ పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డిజిఎం సివిల్ ధనుంజయ, పర్సనల్ మేనేజర్ ఎస్.అనిల్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిప్ప సత్యనారాయణ తదితరులున్నారు.

# రామగుండం నగర అధ్యక్షున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన కాంగ్రెస్ రామగుండం నగర అధ్యక్షుడు బొంతల రాజేష్‌ను ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. కాగా కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కీలక పాత్ర పోషించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వారి వెంట కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, గాదం నందు తదితరులున్నారు.




# ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించాలి

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:**



ఇల్లందకుంట మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం హుజురాబాద్ ఆర్‌డీవో హరిసింగ్ సందర్శించి ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలను పరిశీలించి చేర్పులు, మార్పులు, తొలగింపుల గురించి తగు సూచనలు చేశారు. బిఎల్‌వోలు నూతన ఓటరు నమోదుకు ఫామ్6, చనిపోయిన వారిని తొలగించుటకు ఫామ్7, నివాసము లేని వారికి ఫామ్8 లను సేకరించాలని, అలాగే చనిపోయిన వారి మరణ ధృవీకరణ పత్రాలను కూడా సేకరించాలని సూచించారు. అంతేకాకుండా రోజువారి కార్యక్రమాలైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.మాధవి, నాయబ్ తహసీల్దార్ వరలక్ష్మీ, బిఎల్‌వో సూపర్‌వైజర్‌లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపునకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టుతున్నాం

**మంథని - ప్రభాతవార్త**



వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించటానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత మూలంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు నేతృత్వంలో కలెక్టర్ ఆదేశాల మేరకు బుదవారం మంథని పాతపెట్రోల్ బంక్ సమీపంలో వచ్చిపోయే లారీలను ఆర్టీఏ, రెవెన్యూ అధికారుల సహకారంతో నిలపి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీటిని పుష్కలరంగా అందించటంతో రైతులు అధికంగా పంటదిగుబడి సాధించారన్నారు. లారీల కొరత ఏర్పడిన నేపథ్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు హమాలీలు, మిల్లర్లు లారీ కాంట్రాక్టర్ల సహకారం తీసుకుని రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించటానికి కృషిచేస్తునా న్నమని ఆయన తెలిపారు. మిల్లర్లు త్వరితగతిన లారీల నుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకుని సహకరించాలన్నారు. రైస్‌మిల్లులలో స్థలం కొరత ఉన న్నందున వెంకటాపూర్ పరిసన గ్రామాల ధాన్యాన్ని వెంకటాపూర్ గోదాంలో నిల్వ ఉంచే విధంగా చూస్తామన్నారు. వాతావర్ణం అనుకూలించని పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో రైతులకు అన్ని రకాలుగా తాము అండగా ఉంటామని తెలిపారు. సహకార సంఘం పాలకవర్గ సభ్యులు అన్నదాతకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, తాహసీల్దార్ బండి ప్రకాశ్, డిటి గిరి, ఆర్ఐ రాజబాబు, మోటర్‌వేహికిల్ ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్, సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్‌తో పాటు సహకారసంఘం డైరక్టర్లు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లె గ్రామ సర్పంచ్ నకీర్తి బాలమల్లు తండ్రి కుంటయ్య ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని బుధవారం మండల బిఆర్ఎస్ నేతలు పరామర్శించారు. సర్పంచ్‌ను పరామర్శించిన వారిలో మాజీ ఏఎంసి చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, మండల ఉపాధ్యక్షుడు ముత్యంరెడ్డిలు తదితరులు ఉన్నారు.

# రైతులను అరిగోస పెడుతున్న కేసిఆర్ సర్కారు

**- మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**
**- రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.
కెసిఆర్ సర్కారు రాష్ట్రంలోని రైతన్నను అరిగోస పెడుతుందని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే రైతుకు రసీదు అందించాలని, రైతులు పండించిన పంటకు తరుగు పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవతవకలను నివారించాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కోరుతూ పెద్దపల్లి కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా నడుచుకోకపోవడంతో రైతులకు ఈ దుస్థితి ఏర్పడుతుందని, అకాల వర్షాల వల్ల ఒకవైపు ధాన్యం తడిసి రైతులు నష్టపోతుంటే మిల్లర్ల ఆగడాలతో రైతులకు మరింత నష్టం చేకూరుతుందని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం



సరైంది కాదని అన్నారు. వెంటనే ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సూర సమ్మయ్య, వైనాల రాజు, కటకం రవీందర్, సీలారపు మల్లయ్య, దాసరి గట్టయ్య, కో ఆప్షన్ సభ్యుల అబ్దుల్ రఫీక్, ముస్కం రవీందర్ రెడ్డి, అజీం ఖాన్, కాచే శశిభూషణ్, బొజ్జ సత్యనారాయణ తదితరులున్నారు.

# 2025 నాటికి టిబి రహిత జిల్లా సాధన లక్ష్యం

**- జిల్లా టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
2025 నాటికి పెద్దపల్లి జిల్లా టిబి రహిత జిల్లాగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జిల్లా టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం నిక్షయ్ నివాస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదేశాలతో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో టిబి అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాలు అయిన రెండు వారాలు మించి తెమడ, దగ్గు, రాత్రి పూట జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడంతో ఉన్న వారు సమీప ప్రభుత్వ దవాఖానాలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా వైద ్యం, మందులు అందిస్తుందని, వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌టిబి డాక్టర్ ఎం.సంపత్, టిబి యూనిట్ పర్యవేక్షకులు దేవ తిరుపతి, సంపత్, ల్యాబ్ సిబ్బంది జీనత్, సహశ్రీ, సుజనుద్దీన్, టిబి సేఫ్ వి.శ్రావణి, జయలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

## జీఎం కార్యలయంలో జనరల్ మేనేజర్ టి.వి.రావు పుట్టినరోజు వేడుకలు



రామగిరి-ప్రభాతవార్త
జీఎం ఆర్‌జిత్రి కార్యలయంలో పర్సనల్ విభాగము ఆద్వర్యంలో జనరల్ మేనేజర్ టి.వి.రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జీఎం కు శాలువా, బొకేతో సన్మానించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గోని జీఎం కు శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద యువతుల వివాహానికి పుస్తె మట్టెల అందజేత



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం కార్పొరేషన్ 37వ డివిజన్ చెందిన జూ జూ రి మహేశ్వరీ సాంయ్య దంపతుల కుమార్తె సుచరిత, పెద్దంపేట గ్రామానికి చెందిన మాడుగుల శంకరమ్మ చంద్రయ్య దంపతుల కుమార్తె ప్రేక్ష వివాహాలకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు మంగళవారం స్వగృహంలో పుస్తె మట్టెలను ఎమ్మెల్యే తల్లిదండ్రులు కోరుకంటి లక్ష్మి మల్లయ్యల చేతుల మీదుగా అందజేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో పెద్దంపేట ఎంపిటిసి కొలిపాక శరణ్య మధూకర్, యూత్ కో ఆర్డినేటర్ దొమ్మేటి వాసు, ఫౌండేషన్ బాధ్యులు ఎడెల్లి శ్యాం, సిద్ధార్థ, జూల అన్వేష్ తదితరులున్నారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు వెడల్పు పనులు

**- ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్**



గోదావరిఖని, ప్రభాతవార్త.
సింగరేణి ఏరియా ఆసుపత్రి నుంచి 5వ ఇంక్లయిన్ వరకు ఉన్న రోడ్డు గుంతల మయంగా మారి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నాయని, దాని వెంటనే వెడల్పు చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ స్థానిక ఎమ్మెల్యేను నగర పాలక సంస్థ అధికారులను, ప్రజాప్రతినిధులను ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ రోడ్డు వెంట వెళ్లే వారికి అడుగడుగునా గుంతలు తప్ప ఇంకేమి కనిపించడం లేదని, ఈ గుంతలలో వాహనాలు నడపాలి అంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ముఖ్యంగా ఎంతో మంది ప్రజలు, సింగరేణి కార్మికులు నిత్యం ప్రయాణించే ఈ రోడ్డు 10 సంవత్సరాలైనా అభివృద్ధికి నోచుకోకుండా ఉందని, పెద్ద గుంతలు ఏర్పడటంతో ఈరోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారిందని ఆయన అన్నారు. ఈ సమస్య చాలా ఏళ్లుగా ఉన్న మున్సిపల్ కమీషనర్, మేయర్‌లు, అధికారులు ఏ మాత్రం రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆరోపించారు. ప్రజలు, వాహనదారులు ఈ రోడ్డు బాగు చేయాలని, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న ఒక్కరంటే ఒక్కరూ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ గుంతలలో పడి చాలా మంది తమ కాళ్లు, చేతులు విరగొట్టుకున్న సంఘటనలు కోకొల్లలని ఆయన పేర్కొన్నారు. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు మాత్రం చేయడం తప్ప, రోడ్డు వెడల్పున చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్ర మేలుకొని రోడ్డు బాగు చేసి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజలు, వాహనదారులు ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేవారు. లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## బీరయ్య ఉత్సవాలలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



పెగడపల్లి, ప్రభాతవార్త :
మండలంలోని దోమలకుంట గ్రామంలో జరుగుతున్న బీరయ్య ఉత్సవాలకు మాజీ మంత్రి, పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బుధవారం హజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నంచర్ల సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, డైరెక్టర్ తోట మల్లేశం, నాయకులు దేశెట్టి లక్ష్మీరాజం, చాట్ల ప్రశాంత్, వడ్లూరి ప్రవీణ్ కుమార్, బండారి సతీష్, నేరేళ్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన జిఎం



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యూఎ కింద సింగరేణి యాజమాన్యం నుంచి ఆర్జీ 2 పరిధిలో గల ఇద్దరు డిపెండెంట్లకు జారీ అయిన కారుణ్య ఉద్యోగ నియామకపు ఉత్తర్వులను జిఎం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జిఎం ఎ.మనోహర్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డిప్యూటీ పర్సనల్ అధికారి వంశీధర్ తదితరులున్నారు. సింగరేణిలో ఉద్యోగం ఓ వరం లాంటిదని, నూతనంగా జాయిన్ కాబోతున్న ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా సీనియర్ల వద్ద పని తనపు మెళకువలను తెలుసుకుంటూ సింగరేణి పురోభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## భాధిత కుటుంభాన్ని పరామర్శించిన మంథని సిఐ గడిగొప్పుల సతీష్

రామగిరి-ప్రభాతవార్త
రామగిరి జర్నలిస్ట్ కోండ్ర సుకుమార్ గౌడ్, మాజి సర్పంచ్ కోండ్ర వెంకన్న గార్ల మాతృమూర్తి కోండ్ర రాజమ్మ ఇటీవల అనారోగ్య కారణం తో స్వర్గస్తులైన సంధర్భంగా వారి కుటుంభాన్ని మంథని సిఐ గడిగొప్పుల సతీష్, రామగిరి ఎస్ఐ కటికె రవి ప్రసాద్, పెద్దపల్లి కలెక్టరేట్ సుపరిండెంట్ ఉమాశంకర్ పరామర్శించారు. రాజమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తు వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం రాజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట ఎంపిఓ కాటం భాస్కర్, నాయకులు కుమారస్వామి, పంచాయతి కార్యదర్శి అల్లి రామ్మోహన్, వార్డు సభ్యులు కోండ్ర సారయ్య ఉన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మేడిపల్లి

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణానికి చెందిన రైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ మేరకు చొప్పదండిలో ఒకటవ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్ పెద్ద అన్న కొట్టె లక్ష్మణ్ అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో వారు మృతుని కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్,



మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ పురం రాజేశం, జిల్లా నాయకులు గుర్రం రమేష్ గౌడ్, నిజాంపురం చందు, మావురం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో 70బస్తాల వరిధాన్యం దొంగతనం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ పాత మార్కెట్‌లో ప్రభుత్వ అనుబంధ సంస్థలైన ఐకెపి, రైతు సహాకార సంఘం ద్వారా వరిధాన్యం కొనుగోలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం మొత్కులగూడెం గ్రామానికి చెందిన ఓ రైతు అమ్మకానికి ధాన్యం తీసుకురాగా, తేమ ఉందంటూ అధికారులు వంక పెట్టడంతో మార్కెట్‌లో రెండు రోజులపాటు ఆరబోసారు. ఆ మరునాడు అధికారులు గన్ని సంచులు ఇవ్వడంతో బస్తాలు నింపారు. నింపిపెట్టిన ఆ రాత్రే రెండు రోజుల క్రితం 70బస్తాల వరిధాన్యం మార్కెట్‌లో ఎత్తుకెళ్లారంటూ రైతు గగ్గోలు పెట్టారు. ఇరుగుపొరుగు, పక్కనున్న రైతులను విచారించారు. సదరు రైతు 1001 రకానికి



చెందిన దొడ్డు వరిధాన్యమని, కొన్ని బస్తాలు ఉన్నాయని మిగతావి ఎత్తుకెళ్లారంటూ నిలదీయడంతో ధాన్యం కొనుగోలు చేసిన సింగిల్‌విండో అధికారులు రైతును సముదాయించారు. అనుమానం ఉన్న వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన మరోరైతు వద్ద ఉన్నాయంటూ వద్దు పోయిన రైతు చేత జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇప్పించినట్లు తెలిసింది. ఈ విషయం బయటకు రాకుండా మార్కెట్ కార్యాలయ సిబ్బంది, సింగిల్ విండో సిబ్బంది, ఐకెపి సిబ్బంది వారు జాగ్రత్తలు వద్దారు. ఈ దోపిడి సంఘటన ఇరుగుపొరుగు రైతుల ద్వారా బయటకు వచ్చింది. ఎట్టకేలకు పోయిన వరిధాన్యపు బస్తాలను రైతుకు సింగిల్‌విండో అధికారులు ఇప్పించినట్లు తెలుస్తుంది.

ఎదిఏమైనప్పటికి వ్యవసాయ మార్కెట్ ఆవరణలోనికి వచ్చిన రైతులకు మార్కెటింగ్ అధికారులు, సిబ్బంది పలు విధాల రక్షణ కల్పించి సెక్యూరిటీ గార్డులను నాలుగు గేట్ల వద్ద ఉంచవల్సిందిపోయి మార్కెటింగ్ సిబ్బంది నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహరించడం వల్లనే మార్కెట్‌కు వచ్చిన రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను కోల్పోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. గతంలోను ఇలాంటి సంఘటనలు జరిగాయని రైతులు తెలిపారు.

# అంతర్గత పోరు ప్రారంభం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేధాలు పొడచూపుతు న్నాయని, నాలుగు రోజుల క్రితమే వార్త పత్రిక ముందే జోస్యం చెప్పింది. చెప్పినట్లుగానే నియోజకవర్గంలోని కమాలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామ ఉప సర్పంచ్ మిట్టపల్లి సుభాష్, 4వవార్డు సభ్యురాలు భవాని, 9వ వార్డు సభ్యురాలు మానస, మరో 10మంది యూత్ లీడర్లు ముకుమ్మడిగా బుధవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటన విడుదల చేసారు. పార్టీలో అంతర్గత



కుమ్ములాటలు, ఆధిపత్యపోరు జరుగుతున్నదని, గ్రామ అభివృద్ధి కుంటుపడిపోయిందని ఉప ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చిన లక్షలాది రూపాయలు పక్కదారి పట్టిపోయాయని, అలాంటి వారిపై డిపిఒకు ఫిర్యాదు చేస్తే అవినీతి పరులకు అండగా నిలిచిన పార్టీ పెద్దలు విచారణ జరగకుండా అడ్డుకున్నారని, అడుగడుగున మమ్మల్ని అవమానాలకు గురి చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేక రాజీనామా చేస్తున్నట్లు ఉప సర్పంచ్ సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పిసిఈవోను విచారణ జరపకుండా అడ్డుకుంటున్నారని గ్రామంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడిన కొన్ని వ్యాఖ్యాలను రికార్డు చేసి దాన్ని ఎడిటింగ్ చేసి తప్పుడు మాటలు కలిపి బిఆర్ఎస్ పార్టీ పెద్దలకు వినిపిస్తున్నారని రాజీనామా చేసిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. మండలంలో రాజీనామాల పర్వం మాతోనే ఆగిపోదని, ఇంకా ఎంతో మంది బయటకి వచ్చేవాళ్లు ఉన్నారని వారు అన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటే నియోజకవర్గ ఇంచార్జి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జోక్యం చేసుకోకపోతే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పోతాయని, పార్టీని కాపాడుకో వాల్సిన బాధ్యత ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కౌశిక్ రెడ్డికి ఉందని వారు అన్నారు. ఈ రాజీనామాల ఘటన బుధవారం వాట్సాప్ గ్రూప్‌లలో చూసిన రాజకీయ నేతలు హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాల పరిధిలో సర్వత్ర చర్చనీయంశమైంది.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

పెగడపల్లి – ప్రభాతవార్త : కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రమణరావు అన్నారు. మండలంలోని రాంబద్రునిపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసంద ర్భంగా రమణరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు కంటి వెలుగు కార్యక్రమంలో కళ్లను పరీక్షించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్ రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, నంచర్ల సింగిల్‌విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజ నేయులు, ఎంపిటిసీ సభ్యులు అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు ఇస్లావత్ తిరుపతి నాయక్, క్యాంపు మెడికల్ అధికారి అనూష, సిబ్బంది మహేందర్ రెడ్డి,



జయశీల, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట లక్ష్మీ, హరిమాలతీ పాల్గొన్నారు.

## నూకపల్లి సింగిల్ విండోలో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం నూకపల్లి సింగిల్ విండో పరిధిలోని ఐదు గ్రామాలలో ప్రభుత్వం సబ్సిడీ పై సరఫరా చేసిన పచ్చిరొట్ట విత్తనాలైనా జీలుగా, జనుము విత్తనాలను బుధవారం విండో చైర్మన్ బోయినపల్లి మధుసూదన్ రావు రైతులకు పంపిణీ చేశారు. వానకాలం పంటలకు గాను ముందుగానే ప్రభుత్వం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో అనిల్ రెడ్డి, ఏఈఒ ప్రశాంత్ తో పాటు విండో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రధాని మోదీ స్పూర్తితో పనిచేయాలి

గంగాధర ప్రభాతవార్త: మండల పరిధిలోని గర్శకుర్తి గ్రామంలో కరీంనగర్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు భారత ప్రధాని నరేంద్ర మోడి 20 ఏళ్ల చరిత్ర పుస్తకం బుధవారం బహకరణ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు మాట్లాడుతూ దేశ ప్రజల కోసం ఎలాంటి కలలు కంటున్నారు. ప్రతి ఒక్కరూ మోది స్పూర్తితో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లి కన్వీనర్ పెరుక శ్రావణ్‌కుమార్, కోల అశోక్, మండల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, ఎడవల్లి శశిదర్ రెడ్డి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల ప్రశాంత్, రెండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు, శ్రీపతి రాజేంద్రప్రసాద్, జిల్లా చేనేత సెల్ జాయింట్ కన్వీనర్, దాసరి ఆంజనేయులు, శక్తి కేంద్రం ఇంచార్జీ తాల్లపల్లి రాజశేఖర్, దళితమోర్చా మండల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు గౌరీశం, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్యాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా తీగల అశోక్



మల్యాల, ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో 7గురు సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్‌పి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మల్యాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా ఉన్న మంద చిరంజీవిని మేడిపల్లి మండలానికి బదిలీ చేశారు. కాగా మల్యాల పోలీస్ స్టేషన్ కు బుగ్గారం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న తీగల అశోక్ ను బదిలీ చేస్తూ ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా ఎస్ఐ తీగల అశోక్ మహబూబాబాద్ జిల్లాలో కురవి మండలంలో ఎస్ఐ గా పనిచేసి అనంతరం జగిత్యాల జిల్లాలోని కథలాపూర్, పెగడపల్లి, జగిత్యాల టౌన్, బుగ్గారంలో విధులు నిర్వహించారు. కాగా మల్యాల ఎస్ఐ గా బదిలీ అయిన అశోక్ గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**- బాధిత కుటుంబానికి ఎల్ఒసి అందజేత**

గంగాధర ప్రభాతవార్త: మండల పరిధిలోని కురిక్యాల గ్రామానికి చెందిన ఎస్. శాంతికుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి రావడంతో బుధవారం లక్ష రూపాయల విలువ గల ఎల్ఒసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఎల్ఒసి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.

# క్రీడా స్ఫూర్తి చాటుతూ విజయవంతంగా సిఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీలు

## - జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ - రాష్ట్ర స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు మే 28 నుంచి 31 వరకు

పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త.

క్రీడా స్ఫూర్తి చాటుతూ సిఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా జరిగాయని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం గోదావరిఖనిలోని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో ముఖ్యమంత్రి కప్ 2023 జిల్లా క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలతో కలిసి పాల్గొని క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ అధ్యక్షతన చరిత్రలో నిలిచే అనేక కార్యక్రమాలను అమలు చేసిందని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంలో గ్రామీణ యువత మంచి ఆరోగ్యం, దేహదారుఢ్యంతో ఉండేందుకు ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత క్రీడా నైపుణ్యాలు వెలికి తీసేందుకు సిఎం కప్ 2023 క్రీడా పోటీలు దోహదపడ్డాయని అన్నారు. జిల్లా స్థాయిలో 900లకు పైగా యువతీ, యువకులు 11 రకాల క్రీడా పోటీలలో పాల్గొని 300 పైగా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. మే 28 నుంచరి జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులు మంచి ప్రదర్శన కనబరచాలని జడ్పి చైర్మన్ ఆకాంక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ శారీరక, మానసిక వికాసానికి క్రీడా పోటీలు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని, వివిధ రకాల క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. అనంతరం



వివిధ క్రీడా పోటీలలో విజయం సాధించి విజేతలకు మెడల్స్, ట్రోఫీలను, ప్రశంసా పత్రాలను అతిథులు అందజేశారు. సిఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపను కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహించి ఆటా పాట వీక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, రామగుండం మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, జడ్పిటిసిలు, ఎంపిపిలు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, విద్యాశాఖాధికారి మాధవి, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులున్నారు.

# తాత కళ్ళజోడు బాగుందా.. కెసిఆర్ పంపిండు

## - ఎంపిపి శరత్ రావు



ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని గోపాల్‌పల్లె గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి జనగామ శరత్ రావు ఆ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించుకుని కంటి అద్దాలు తీసుకున్న వృద్ధునికి అద్దాలు తొడుగుతూ తాత కళ్ళ జోడు బాగుందా... మీ కోసం సిఎం కెసిఆర్ సారు పంపిండు అని చెప్పగానే ఆ వృద్ధుడు కెసిఆర్ సారు, సర్కారు సల్లగుండాలనడంతో, మీ ఆశీర్వాదం కెసిఆర్ సారుకు ఎప్పుడూ ఉండాలని ఎంపిపి పెద్దాయనతో అనగా, అక్కడే ఉండి ఇదంతా గమనిస్తున్న జడ్పిటిసి గుండం నర్సయ్య పెన్షన్ వస్తుందా పెద్ద మనిషి అని అడగ్గా... రెండు వేలు వస్తుంది బిడ్డా... అది కూడా కెసిఆర్ సారే పంపుతుండూ అనడంతో అట్లైతే సారును మీరెప్పుడు మరువద్దు అంటూ పెద్దాయనకి, ఎంపిపికి, జడ్పిటిసికి మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకొంది.

# 11వ వేజ్‌బోర్డు ఒప్పందంతో కార్మికులకు బలమైన ఆర్థిక ప్రయోజనం

## - సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 19, 20వ తేదీల్లో కోల్‌కత్తాలో నిర్వహించిన జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందం 10వ సమావేశంలో మెరుగైన వేతన ఒప్పందం, అలవెన్సులు సాధించి చారిత్రాత్మకమని, దీని ద్వారా బొగ్గు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులందరికీ బలమైన ఆర్థిక ప్రయోజనం ఉంటుందని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మొండిగా వ్యవహరించిన కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు దిగి వచ్చే విధంగా బిఎంఎస్ ప్రతినిధులు పని చేస్తున్నారని తెలిపారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బొగ్గు, విద్యుత్ బకాయిలు 25వేల కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం



వేజ్‌బోర్డు ఒప్పందం పట్ల సంబురాలను జరిపారు. బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్, మాదాసి రవీందర్, మంచినీళ్ల స్వామి, తాట్ల లక్ష్మయ్య, సంగాని సాంబయ్య, రాపోలు వజ్ర వేణు, పెంచాల వెంకటస్వామి, పోతరాజు భాస్కర్, ఎల్లావుల కోటయ్య, ఆరెల్లి శ్రీకాంత్, భీమునిపల్లి నారాయణ, చీకట్ల మల్లేశం, పెరుమాండ్ల భానయ్య, తడక గట్టయ్య, కుమ్మరి నగేష్ తదితరులున్నారు.

# 2,2ఎ గనిని సందర్శించిన జిఎం ఆర్‌అండ్‌డి కార్పొరేట్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ గనిని జిఎం ఆర్‌అండ్‌డి కార్పొరేట్ ఎండి.సుభానీ బుధవారం సందర్శించారు. సుందిళ్ల ట్యాంక్ కింద ఉన్న జిడికె 2, 2ఎ ఇంక్లయిన్ పిల్లర్స్ స్థిరత్వం, జిడికె సిఎం, ఓసి 150 మీటర్ ఓబి డంప్ కింద ఉన్న పిల్లర్ల స్థిరత్వంపై శాస్త్రీయ అధ్యయనం, వాటిపై సమీక్ష నిర్వహించారు. అలాగే వాటిపై ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్‌తో చర్చించారు. కార్యక్రమంలో అధికారులు కె.చంద్రశేఖర్, బానోతు సైదులు, జె.తిరుపతి, కె.అమర్ నాథ్, మహమ్మద్ అలీ, ఆర్.దామోదర్ తదితరులున్నారు.

# జర్నలిస్టులను మరిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**తెలంగాణ ర్ట్రాష సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం**

**అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం**

**ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సమస్యలు పొందుపరుస్తాం**

జగిత్యాల,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్.జైపాల్,కార్యదర్శి వెంకటరమణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు,జాతీయ కౌన్సిల్ సభ్యులు సోమ జీవన్‌రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు సాధనకై జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జీవన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే తొలి ఏడాదిలోనే జర్నలిస్టు సమస్యలు పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సమస్యలను పొందుపరుస్తానని అన్నారు.విద్యవైద్యంతో పాటు ఇంటి వసతి ప్రభుత్వాలు కల్పించడం రాజ్యాంగం హక్కు అని తెలిపారు.జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంపై సుప్రీంకోర్టుకు అభ్యంతరం ఏమి లేదని వెలువరించినప్పటికీ ఇళ్ల స్థలాల పంపిణీ చేపట్టకపోవడం



బాధాకరమన్నారు.ప్రభుత్వ స్థలాలు లేని చోట ప్రయివేట్ స్థలాలు సేకరించి జర్నలిస్టులకు ఇవ్వాలని ఎమ్మెల్సీ సూచించారు.తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు సూత్రదారులని,అటువంటి వారిని ప్రభుత్వం రోడ్డున పడేయడం బాధాకరమన్నారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించి ఎన్నికల మేనిఫెస్టోలో చేరుస్తామని జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్,పిసిసి సభ్యుడు గిరినాగభూషణం,జిల్లా పంచాయతీ రాజ్‌చాంబర్ చైర్మన్ పెగడపల్లి మండలం బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్,బిజెపి,బిఎస్పీ,బిసి,ఎస్సీ,యూత్ సంఘాలు,భారత సురక్ష సమితి కార్యకర్తలు,నాయకులు తదితరులు సంఘీభావం తెలిపారు.

# కొండాపూర్ గౌడ సంఘానికి లక్ష విరాళం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి బుధవారం భారాస పార్టీ రాష్ట్ర నేత పోనుగోటి శ్రీనివాసరావు ఒక విగ్రహ ప్రతిష్టాపన కోసం ఆలయ నిర్మాణ కమిటీ గౌడ సంఘం సభ్యులకు ఒక లక్ష విరాళం అందించారు.కొండాపూర్ గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ బర్ల జనార్ధన్ గౌడ్,అధ్యక్షులు గంగాధరి,శేఖర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి తిరుమల శ్రీనివాస్‌గౌడ్,ఉపాధ్యాక్షుడు తనుగుల రవిగౌడ్,సహాయ కార్యదర్శి తనుగుల అంజయ్యగౌడ్‌లో పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు, ఏగోలపు సదయ్య గౌడ్

ఓదెల, (ప్రభాత వార్త):

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో గౌడ కులస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఊరేగింపులో బోనం ఎత్తుకుని ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని అమ్మవార్లకు ప్రత్యేక పూజ నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అమ్మవార్ల దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్ద మనుషులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, పుల్లూరి పృథ్వీరాజ్, చర్లపల్లి రాజు గౌడ్, సిరిశెట్టి రమేష్ గౌడ్, వీరస్వామి గౌడ్, నల్గొండ రమేష్ గౌడ్, నల్లగొని శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్, కిరణ్ రెడ్డి, గట్టయ్య గౌడ్, సిరిశెట్టి మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఉప సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తుడైన శాగంటి సాయిలు బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ ఉప సర్పంచ్ ఐలవేని శ్రీనివాస్ అంత్యక్రియల కోసం రెండు వేలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఇదిలా ఉండగా పోతిరెడ్డిపల్లి గ్రామానికి రామంచ కొమురయ్య మంగళవారం జమ్మికుంట మండలం నాగంపేటలో పిడుగుపాటుకు మృతి చెందగా తెలుసుకున్న ఉప సర్పంచ్ శ్రీనివాస్ మృతుని కుటుంబ సభ్యులకు రెండు వేలు ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. కాగా వారి కుటుంబాలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఆయన వెంట గ్రామ నాయకులు, ప్రజలు ఉన్నారు.

## కేసీఆర్ సిఎం కప్ జిల్లా ఫైనల్ లో గెలుపొందిన ఓదెల యువకులు

ఓదెల, (ప్రభాత వార్త):

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లా సిఎం కేసీఆర్ కప్ క్రీడల పోటీలను గోదావరిఖనిలో నిర్వహించగా ఓదెల మండలానికి చెందిన విద్యార్థులు జిల్లా ఫైనల్ కప్‌లో గెలుపొందిన యువకులు దాసరి కుమార్ కనగర్తి గ్రామం షాట్‌పుట్‌లో రెండవ బహుమతి సాధించారు. అలాగే పుప్పాల అజయ్ కుమార్ పోత్కపల్లి గ్రామం లాంగ్ జంప్‌లో రెండవ స్థానం షార్ట్‌పుట్ లో మూడో బహుమతి సాధించారు. వీరి ఆట నైపుణ్యాతను ప్రదర్శించి ఫైనల్‌లో గెలుపొందిన యువకులను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఎంపిడివో జీ. సత్తయ్య, ఎంపివో వాజిద్, జూనియర్ అసిస్టెంట్ సతీష్, కార్యదర్శి కిరణ్, ఇతర సిబ్బంది బహుమతులు అందకున్న యువకులను అభినందించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపి వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దాసరి

ఓదెల, (ప్రభాత వార్త):



ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్ లో ఓదెల మండల యూత్ అధ్యక్షులు, ఆలయ కమిటీ డైరెక్టర్ మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్ సోదరి వివాహ వేడుకల్లో ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు ఎంపిపి కునారపు రేణుకా దేవి, ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మహేందర్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, పార్టీ కన్వీనర్ డాక్టర్ సతీష్, సర్పంచులు గుండేటి మధు యాదవ్, పోతుగంటి రామ రాజు, ఒజ్జా కోమలత శ్రీనివాస్, ఎంపిటిసిలు నోముల పద్మావతి ఇంద్రారెడ్డి, ఆరెల్లి సరోజన మొండయ్య, బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, ఓదెల గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనగర్తిలో బిటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపి వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దాసరి

ఓదెల, (ప్రభాత వార్త):



ఓదెల మండలం కనగర్తి గ్రామంలో బిటి రోడ్ పనులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి వెంకటేష్ నేత మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం కేసీఆర్ గ్రామాలు పట్టణాలు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న తరుణంలో వేగంగా రాష్ట్రంలో తారు రోడ్ల పనులు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా కనగర్తి గ్రామంలో జరుగుతున్న బిటి రోడ్డు పనులను పరిశీలించామన్నారు. రోడ్డు పనులు మరింత నాణ్యతగా వేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి యాదవ కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరన్న పట్నాల ఉత్సవాల్లో పాల్గొని ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, బీరన్నకు మొక్కులు సమర్పించుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, సర్పంచ్ దామోదర్ రెడ్డి, ఎంపిటిసి ఆరెల్లి సరోజన మొండయ్య, పోతుగంటి రాజు, శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం వడ్డెర కాలనీలో గ్రామంలో గుట్టపై శ్రీ సీతా రామచంద్రస్వామి,లక్ష్మణస్వామి,హనుమాన్ యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ మంత్రి గిడిసెల రాజేశం గౌడ్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జితేందర్,గ్రామ మండల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, (ప్రభాతవార్త):

పెద్దపల్లి నియోజక వర్గంలోని పలు వివాహ వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. పెద్దపల్లి నియోజక వర్గం ఓదెల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కలవేన వారి వివాహ వేడుకల్లో, కనగర్తి గ్రామానికి చెందిన పిట్టల వారి వివాహ వేడుకల్లో, పెద్దపల్లిలోని నందన గార్డెన్‌లో కొక్కుల వారి వివాహ వేడుకల్లో, ఆర్ ఆర్ గార్డెన్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## సిపిఎం భూపోరాట 4వ కేంద్రంలో వంట-వార్పు

గోదావరిఖని, (ప్రభాతవార్త):



నిరుపేదలకు ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో రామగుండం ఏరియాలో నిర్వహిస్తున్న భూ పోరాటం 38 రోజులకు చేరుకుంది. ఈ మేరకు 4వ భూపోరాట కేంద్రం జంగాపల్లి వద్ద బుధవారం వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. 3, 5వ డివిజన్‌కు చెందిన యువజన నాయకులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 38 రోజులుగా జంగాలపల్లి శివారులో చేస్తున్న భూ పోరాట కేంద్రంలోని ప్రజల ఇబ్బందులను, బాధలను ప్రత్యక్షంగా చూసి స్పందించిన మూడవ, ఐదవ డివిజన్ యువజన నాయకులు కృష్ణ, వెంకటేష్, శశి స్వచ్ఛందంగా వంట వార్పు కార్యక్రమం బుధవారం రోజు సహపంక్తి భోజనాల కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలను కేటాయించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల కుమారస్వామి, నాగమణి, సైముద, పీర్ మహ్మద్ తదితరులున్నారు.

# రైస్‌మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్







**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ధాన్యం దిగుబడికి రైస్ మిల్లుల వద్ద సమస్య లేకుండా చర్యలు తీసుకోవలని రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులకు సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి మంత్రి గంగుల కమలాకర్,పౌరసరఫరాల కార్పోరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్‌తో ధాన్యం కొనుగోలు కేంద్రాలు,సిఎంఆర్ రైస్ అంశంపై జిల్లా కలెక్టర్ ,సంబంధిత అధికారులతో వీడియో కాన్స్ రెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కొనుగోలు తీసుకున్న చర్యలను మంత్రి వివరించిన కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. కొనుగోలు కేంద్రాల 450 ప్రారంభించామని మంత్రికి తెలిపారు. జిల్లా కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతుల నష్టపోవద్దనే ఉద్దేశ్యంతో సీఎం కేసిఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లా రైస్‌మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థల సమస్య ఉందని,దీని వల్ల లారీల మూమెంట్,మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కమలాకర్ మాట్లాడుతూ దిగుబడి ఆలస్యం అవుతుందని దీనిని నివారరించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. జిల్లాలో లారిల సంఖ్యను పెంచాలని అన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగొలలో ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ జితెందర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

- గతం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేస్తాం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో రైతులు పండించిన పంటను ప్రణాళికబద్దంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైస్ మిల్లర్లకు అలాట్ చేసిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమీషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సమీకృత జిల్లా కమీషనరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరంలో 4.5లక్షల రైతుల నుంచి 28లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4లక్షల మంది రైతుల నుంచి 38లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో లక్ష 40వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో ధాన్యం దిగుబడి చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతి రోజూ జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తోట వెంకటేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి మైఖేల్ బోస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం, మడిపల్లిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

- గౌడ బిడ్డలను సల్లంగా చూడు ఎల్లమ్మ తల్లి - ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** గౌడ బిడ్డలను చల్లంగా చూడు ఎల్లమ్మ తల్లి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంలో మండలంలోని మడిపల్లిలో గౌడ కులస్థుల ఆరాధ్య కుల దైవం గౌడ కులస్థుల ఇలవేల్పు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లమ్మ తల్లి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కి గౌడ కులస్థులు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుతో వెళ్ళి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.ప్రత్యేక పూజలు చేసి





చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరికి కుల దైవం ఉంటుందని, వారి ఆచార సాంప్రదాయాల ప్రకారం పండుగలు చేయడం వల్ల ఆ వంశానికి కుటుంబాలకు మేలు కలుగుతుందని అన్నారు. ఎల్లమ్మ తల్లి చల్లని చూపుతో గౌడ కులస్థులు అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండేలా చూడు ఎల్లమ్మ తల్లి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మున్సిపల్ కౌన్సిలర్లు ధర్మారం గౌడ సంఘం నాయకులు గౌడ కులస్థులు, మడిపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొండపాక రమేష్, గౌడ సంఘం పాలకవర్గం స్థానిక ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్థులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 19వ వార్డులో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 26వ తేది వరకు శిబిరం కొనసాగుతుందని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే దగ్గర చూపు సమస్య ఉన్న వారికి అప్పటికప్పుడు అద్దాలు ఇవ్వడం జరుగుతుందని, దూరం చూపు సమస్యలు ఉన్న వారికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సాజిద్, డిస్ట్రిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, కంటి వెలుగు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.




# ప్రయాణీకుల సురక్షిత, భద్రత కోసం అభయ ఆప్

- వేములవాడ పట్టణంలో 1300 ఆటోలకు అనుసంధానం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రయాణీకుల సురక్షిత, భద్రత కోసమే అభయ ఆప్‌ను రూపొందించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. వేములవాడ పట్టణంలోని 1300 ఆటోలకు అభయ ఆప్‌ను అనుసంధానం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ఆటో డ్రైవర్లు, యజమానులతో అభయ ఆప్ గురించి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ఆటో డ్రైవర్లకు అభయ క్యూఆర్ కోడ్, ఇన్సూరెన్స్ పేపర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలతో పాటు రాజన్న దర్శనానికి అనునిత్యం వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు వస్తారని, వారి రక్షణ దృష్ట్యా వేములవాడలో ఉన్న ప్రతి ఒక్క ఆటోకి పోలీసు వారు అందించే అభయ 'మై ఆటో ఈజ్ సేఫ్' అనే క్యూఆర్ కోడ్ ఉన్న స్టిక్కర్‌ను డ్రైవర్ వెనుక సీటుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆటోలో సురక్షితంగా ప్రయాణిస్తున్నామనే నమ్మకం ప్రయాణీకులకు కల్పించాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. ప్రయాణీకులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో అసురక్షితంగా భావించే ఏదైనా పరిస్థితిని సంఘటనలను ఎదుర్కొన్నప్పుడు ఆటోకి ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలని స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ ఫోటో, వివరాలతో పాటు వాహనానికి సంబంధించిన వివరాలు వస్తాయని వాటితో పాటు ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లయింట్ ఆప్షన్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణీకులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు వెళ్తుందని వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీసు వారికి సమాచారం అందవేయడంతో వెంటనే స్పందించి వాహనం యొక్క లైవ్ లొకేషన్‌కు చేరుకుంటారని అన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించినా, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ చేసినా ఈ యాప్ ద్వారా కంప్లయింట్ చేయవచ్చన్నారు. అదేవిధంగా ప్రయాణికులు వారు ప్రయాణిస్తున్న వాహనానికి రేటింగ్ కూడా ఇవ్వవచ్చన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటోలో పరిమితికి మించి ఎక్కించుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరం అని డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సిఐలు వెంకటేష్, భన్సీలాల్, ఎస్ఐ నాగరాజు, వెంకట్రాజం, దిలీప్, అభయ ఆప్ రూపకర్త అభిచరణ్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ఓనర్స్ పాల్గొన్నారు.